సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 28 జనవరి 2024 : పేజీలు 12

# మోడీ, జగన్, బాబు రాయలసీమ ద్రోహులు

## డాక్టర్. నర్రెడ్డి తులసి రెడ్డి



**కడప బ్యూరో, మేజర్ న్యూస్:** మోడీ, జగన్, చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విరుచుకుపడ్డారు. రాయలసీమకు బిజెపి శని గ్రహము లా: వైకాపా, టిడిపిలు రాహు కేతువులుగా దాపరిచాయని ధ్వజమెత్తారు. వీరి పరిపాలనలో రాయలసీమకు నవ మోసాలు జరిగాయన్నారు. అవి సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా అమలు కాలేదు.రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదు.కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదు. దుగరాజపట్నం కొత్త ఓడరేవు ఊసే లేదు. శ్రీకాళహస్తి దగ్గర కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన మన్నవరం విద్యుత్ పరికరాల కర్మాగారం మూతపడింది. రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం మిగతా 2లో

# డబుల్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని ఉప్పరపల్లి మెయిన్ రోడ్డు వద్ద నుండి పుష్పగిరి వరకు తొమ్మిది కోట్ల 80 లక్షల రూపాయలతో నిర్మించిన డబల్ రోడ్డును శనివారం కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, కలెక్టర్ విజయరామరాజుతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న,రిటైర్డ్ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎర్రసాని మధుసూదన్ రెడ్డిలతో కలిసి బ్రిడ్జిని ప్రారంభించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు.అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు 80 లక్షల రూపాయలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోడౌన్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నూరు మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఉప్పరపల్లె మెయిన్ రోడ్డు నుండి పుష్పగిరి వరకు 9 కోట్ల 80 లక్షల రూపాయల ఎండిఆర్ నిధులతో డబల్ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందన్నారు.ఇందులో రెండు బ్రిడ్జిలు కూడా నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఒకటి ఉప్పరపల్లి శివాలయం వద్ద మరొకటి శివాలపల్లె వంక వద్ద నిర్మించడం జరిగిందన్నారు.అంతే కాకుండా ఉప్పరపల్లి గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు 80 లక్షల రూపాయలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోడౌన్ను రిటైర్డ్ ఫారెస్ట్ మిగతా 2లో




# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ఇంచార్జ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**

**-విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం**

**-జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ఖాన్ పేర్కొన్నారు. శనివారం వీరబల్లె మండలం ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన లైబ్రరీని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జడ్పీచైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆలక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించ వచ్చునన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. వంగిమల్ల గ్రామంలో ఆమూరివాండ్ల కిరణ్ సహకారంతో జిల్లా పరిషత్ మిగతా 2లో

# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన ఉండాలి

**-పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు...సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం**

**-శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్..**




**కడప బ్యూరో మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కాలేజ్ ఆడిటోరియం మీటింగ్ హాల్ నందు "శాశ్వత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్స్, స్టూడెంట్స్, వారి సిబ్బందితో అవగా హన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయపరిష్కారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. పర్మనెంట్ లోక్అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (పార్టీస్) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనద న్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్అదాలత్ అందించేతీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస మూర్తి, కరెస్పాండంట్ ఫాథర్ ఎల్. ఆరోగ్య స్వామి, లెక్చరర్లు, స్టాఫ్, స్టూడెంట్స్, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్స్ ఎం. వి. సుబ్బా రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు సభకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు

**- జన సమీకరణతో సత్తా చాటిన జయచంద్రారెడ్డి...**



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకుడు దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ తో తన సత్తా చాటాడు. పీలేరులో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా.. కదలిరా బహిరంగ సభకు నియోజక వర్గంలోని ఆరు మండలాల నుండి 120 బస్సులు, 1100 కార్లు సుమారు 10 వేలకు పైగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు జయ చంద్రారెడ్డి ఇచ్చిన పిలుపుకు ఆయన వెంట తరలి వెళ్లారు. నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత భారీ ఎత్తున జన సమీకరణ చేసిన దాఖలాలు లేవని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. పీలేరు బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు కు జయచంద్రారెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన యాలకుల గజమాల అలంకరించడం తో సభలో జయచంద్ర రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో ఈలలు, కేకలు, హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి. ఈ బహిరంగ సభలో ఎక్కడ చూసిన తంబళ్లపల్లె అభిమానులు జయచంద్రారెడ్డి నామ జపంతో ఆ ప్రాంతం మారు మ్రోగింది.తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన వందలాదిమంది జయచంద్ర యువ సైన్యం పీలేరు బహిరంగ సభకు తరలివచ్చే కార్యకర్తలకు భోజన వసతి, వారి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించడం తో పాటు బహిరంగ సభలో జయచంద్రారెడ్డి టీ షర్టులతో మిగతా 2లో

## భూగర్భ డ్రైనేజీ- మ్యాన్ హెూల్స్ పనులను పరిశీలన

**-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వివి నరసింహ రెడ్డితో కలిసి శనివారం పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. పెద్ద కొండప్ప కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ పనులను పరిశీలించారు. బైపాస్ రోడ్డునందు చెత్తను రోడ్డుపై వేసిన ఇంటి యజమానిని పిలిచి ఆయన మందలించారు.ఇలాగే మళ్ళీ చెత్తను రోడ్డుపైవేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.అనంతరం మెయిన్‌రోడ్డు నందు జరుగుతున్న సెంట్రల్ బోలేవార్డ్ పనులను, లయోలా డిగ్రీ కాలేజి రోడ్డు నందు జరుగుతున్న నీటి సరఫరా పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీరు సచ్చిదానంద రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్లు వేయించిన భరత్ కుమార్ రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, మంగంపేట గ్రామ పంచాయితీ ఆర్.ఆర్-1,2,3 పైన వీధుల్లో సుమారు 3 లక్షల రూపాయల సొంత నిధులతో, రోడ్లు వేయించిన గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ మరియు చిత్తూరు జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ తల్లెం.భరత్ కుమార్ రెడ్డి. ఆర్.ఆర్ -1,2,3 వీధి గ్రామ ప్రజలు వెంకటేష్, వెంకట లక్షుమ్మా, రుక్మినమ్మా ఘణంగా పూల మాలలతో, శాలువాతో సత్కరించి, మంగళ హారతితో ఘణ స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏ సమస్యలున్న నేనున్నానంటు మరియు రాబోయే కాలంలో చాలా గ్రామ అభివృద్ధి పనులు చేపడతానని చెప్పడం జరిగింది. ఆర్.ఆర్-1,2,3, వీధుల్లో నివసిస్తున్న 3 వీధి :వెంకటేష్, సైలస్ , 2వ వీధి: వెంకట లక్షుమ్మ, మనెమ్మ, రుక్మినమ్మ, 1వ వీధి: నారాయణ స్వామి వీరందరూ మాట్లాడుతూ రోడ్లు వేయడంతో కూరగాయల బండ్లు, ఆటోలు వారి ఇళ్ల దగ్గరికే రావడం, కొన్ని సంవత్సరాల కళ నెరవెర్చారని చాలా ఆనందంతో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపులేటి సూరి, పసుపులేటి మణి,పసుపులేటి విజయమ్మ, గురసాల దినేష్, బత్తల హరి, వాల్మీకి శ్రీనివాసులు,శ్రీకాంత్, శ్రీలత, మనీనా, మొడపోతుల శ్రీకాంత్, నాగరాజు, నారాయణమ్మ, మాణిక్యమ్మ, పుల్లయ్య, వినయ్, శ్రీను, మాంగాటి బుజ్జి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు పోష్ యాక్టు ను సద్వినియోగం చేసుకోవాలి



**సిద్దవటం మేజర్ న్యూస్:**మహిళలు పోష్ యాక్టు ను సద్వినియోగం చేసుకోవాలని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. సిద్దవటం శివారులోని మూలపల్లి క్రాస్ వద్దనున్న జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టు ఆవరణలో శనివారం పోష్ యాక్టు పై మహిళలకు, మండలస్థాయి అధికారులకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడు తూ మహిళలు పనిచేసే ప్రదేశాల్లో వారిని లైంగికంగా వేధింపులకు గురించేస్తే అలాంటి వారిపై పోష్ యాక్టు ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ కళావతి, ఎంఇఓ శంకరయ్య, వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, ఎస్సై పెద్ద ఓబన్న, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పులివెందులలో బీటెక్ రవికి వెల్లువెత్తుతున్న ప్రజాబిమానం

**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందులలో ప్రచార జోరు పెంచిన బీటెక్ రవి అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న పులివెందుల ప్రజానీకం ఘన స్వాగతం పలుకుతున్నారు వాటిలో భాగంగా శనివారం పులివెందుల మున్సిపాలిటీలో, నగరిగుట్ట లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి వారి సతీమణి లత రెడ్డి టీడీపీ -జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల గురించి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్టలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు పథకాల గురించి వివరించడంజరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ ఇక రానున్నది తెలుగుదేశం పార్టీనే అని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ను అత్యధిక మెజారిటీతో మీ విలువైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో మండల ఇంచార్జ్ లు ,పులివెందుల మున్సిపాలిటీ నాయకులు, బ్రాహ్మణపల్లి వెంకట రామిరెడ్డి, కొరియర్ ప్రసాద్, నల్ల గారి భాస్కర్ రెడ్డి, కాసిం, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు జరిగింది.



## దుర్వ్యసనాలకు దూరంగా వుండాలి

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని, అవసరమైతే బ్రహ్మ కుమారీల సహాయం అందుకు పొందాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక యర్రగుంట్ల రోడ్డులోని కెఎంహెచ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న ఓం శాంతి మోడంపల్లె శాఖ వారి రూబీ జూబ్లీ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజయోగ మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, గతంలో తాను కూడా దుర్వ్యసనాలకు గురైన సమయంలో ఓం శాంతి వారే తనను సన్మార్గంలో నడిపారని వివరించారు. ఓం శాంతి అనేది ఎవరైనా ఆచరించవచ్చని, దాని గురించి ఎవరికైనా అపోహలు వుంటే విరమించుకోవాలన్నారు. ఆహార విషయములో పలు మార్పులే తప్పా జీవన విధానంలో ఎటువంటి మార్పులు వుండవని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగాచదివి ఉన్నత స్థాయికి ఎదగాలి




**(మొదటి పేజీ తరువాయి)**హై స్కూల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో లైబ్రరీ నిర్మించడం జరిగిందని ప్రతి విద్యార్థి లైబ్రరీలోని మంచి మంచి బుక్స్ చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. వంగిమల్ల జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.అనంతరం జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థి బాగా చదివి ఆర్డీవోలు, కలెక్టర్లు స్థాయికి ఎదగాలన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల చదువుకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల సంక్షేమానికి అధిక నిధులు ఖర్చు చేసి అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన వసతి దీవెన, ఫీజురియంబర్స్మెంట్, పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. నేడు పాఠశాలలు తెలిసిన వెంటనే విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్ అందజేసి ప్రతి విద్యార్థి బాగా చదివే విధంగా వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇస్తూ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆమూరివాండ్ల కిరణ్ సహకారంతో లైబ్రరీ ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభ పరిణామమని విద్యార్థులందరూ ఈ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు ప్రహరీ మరియు వాటర్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లేశ్వరి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సర్పంచ్ సరస్వతమ్మ, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**(మొదటి పేజీ తరువాయి)** ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎర్రసాని మధుసూదన్ రెడ్డి(స్థల దాత)సహకారంతో నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఈ సందర్భంగా ఎర్రసాని మధుసూదన్ రెడ్డి(స్థల దాత), ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమా లలో ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న, రిటైర్డ్ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎర్రసాని మధుసూదన్ రెడ్డి,కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఆర్డీవో మధుసూదన్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,ఎస్ఈపి మహేశ్వర్ రెడ్డి,ఈఈబి.ప్రభాకర్ నాయుడు,డిఈడి కళ్యాణి,క్వాలిటీ కంట్రోల్ ఈఈ గీతా రాణి,ఎస్ఈ శివకుమార్, మండల వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు ఎర్రసాని మోహన్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ముదిరెడ్డి రవిరెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఎంపీటీసీ ఎర్రసాని నిరంజన్ రెడ్డి,సర్పంచ్ ముమ్మడి సుదర్శన్ రెడ్డి,నిత్యపూజయ్య,టి.ఎన్. చంద్రారెడ్డి,పుల్లయ్య యాదవ్, తహసిల్దార్ పటాన్ అలీఖాన్,డి ఎఫ్ఓ సుధీర్,అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మోడీ, జగన్, బాబు రాయలసీమ ద్రోహులు

**(మొదటి పేజీ తరువాయి)** 2007-08 లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి, పనులు ప్రారంభించిన కడప-రాయచోటి-మదనపల్లి-బెంగుళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ పనులు నిలిచిపోయాయి. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం 9 సంవత్సరాలైనా హైదరాబాదు నుండి రాయలసీమకు తరలించలేదు. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని, హైకోర్టులలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలి. కానీ వీరి పాలనలో ఆ రెండింటిలో ఒకటి కూడా రాయలసీమలో ఏర్పాటు కాలేదు. రాయలసీమలోని సాగు నీటి ప్రాజెక్టులైన తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులలో సింహభాగం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయగా, తెలుగుదేశం పార్టీ, వైకాపా పాలనలో నిధులు లేక నత్తనడకన సాగుతున్నాయి. రాయలసీమకు తీరని ద్రోహంచేసిన పై మూడు పార్టీలను ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందు తుంది అని తులసి రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు విష్ణు ప్రీతం రెడ్డి పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ పిసిసి మాజీ ఉపాధ్యక్షురాలు సుజాత రెడ్డి జాతీయ విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షులు ధ్రువ కుమార్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ ప్రొద్దుటూరు అసెంబ్లీ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యశర్మ డిసిసి ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్ బిసి జిల్లా అధ్యక్షులు చిన్న కుళ్లాయప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జానకి రామ్ హరి ప్రసాద్ సంతోషమ్మ నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## బాబు సభకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు

**(మొదటి పేజీ తరువాయి)**సేవా కార్యక్రమాలతో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఇచ్చిన పిలుపుకు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంత పెద్ద ఎత్తున హాజరవడం, సభ విజయవంతం చేయడంలో కార్యకర్తలు చూపిన ఆదరాభిమానాలతో నా జన్మ చరితార్థమైందని ప్రతి కార్యకర్తకు సదా రుణపడి ఉంటానని భవిష్యత్తులో మీకోసం ఏ త్యాగానికైనా సిద్ధమని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రాబోయే ఎన్నికలలో టిడిపి సత్తా చూపించి చంద్రబాబు నాయ్నుడు ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చో పెడతామని అన్నారు.



## రాజంపేట లో అమ్మాయి అదృశ్యం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం నుండి ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శాలినిప్రియ అనే అమ్మాయి వాళ్ళు తల్లిదండ్రులతో గొడవపడి ఇంటి నుండి చెప్పకుండా వెళ్ళిపోయింది ఆ అమ్మాయి ఆచూకీ తెలిసిన వెంటనే యస్ఐ 9121100573, సిఐ 9121100572 నెంబర్లకు తెలియజేయవలసిందిగా మనూరు పోలీస్ లు తెలిపారు

## పురాతన చర్చిని సందర్శించిన విదేశీయులు:



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలకేంద్రంలో నీ సగిలేరు ఒడ్డున ఉన్న 136 ఏళ్ల పరి.పేతురు.పరి.పౌలు సిఎస్ఐ చర్చిని శనివారం అమెరికా దేశస్థులు సందర్శించారు.చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.చర్చి విశిష్టత గురువులు తెలియజేశారు. రెవరెండ్.సంజయ్ మధు,రెవరెండ్.అబ్రహం ప్రేమ్ చంద్,కారు.జె.ప్రవీణ్(చిన్ను),చిత్త. రాజశేఖర్ రెడ్డి,ప్రభావతి,శ్రీనివాసుల రెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల వారి చెక్క భజన గజ్జపూజకు హాజరైన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో పెనగలూరు మండలం నాగాయపేట నందు శ్రీ శ్రీశ్రీ సీతారాముల వారి చెక్కభజన గజ్జ పూజకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యారు.ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాతో పూలమాలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో కోడూరు మండలం కన్వీనర్ సుదాకర్ రాజు, స్థానిక నాయకులు రామ్మోహన్ రెడ్డి, పెంచలయ్య, రాజగోపాల్, శంకరయ్య,పెనగలూరు, చిట్వేల్ చెందిన వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో పలువురి చేరిక



**దువ్వూరు, మేజర్ న్యూస్:**మైదుకూరు నియోజక వర్గం దువ్వూరు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన గుర్రం రఘునాథ నాయుడు, కొల్లు రఘునాథ నాయుడు,గుది సురేష్ నాయుడు,కొల్లు సుధాకర్ నాయుడు తో పాటు తదితర వారి అనుచర వర్గం పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో మైదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి సియం సురేష్ నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో ఆదివారం చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తో తిరిగి సొంత గూటికి పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని,పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరడమైనది.ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ప్రశంసించిన చంద్రబాబు

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలంలోని వైసీపీ నాయకుల కబంధహస్తాల నుండి సుమారు 1000 కోట్ల రూపాయలు విలువచేసే 700 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినందుకు పీలేరు నియోజకవర్గం అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. గతంలో నేను ఎన్నోసార్లు పీలేరు వచ్చానని అయితే ఇంత భారీ ఎత్తున వచ్చిన జనాలను నేను చూడలేదని ఆయన కృషితో ఆయన పట్టుదలతో ఉమ్మడి జిల్లాల నుండి కూడా సుమారు రెండు లక్షల మందిని స్వతహాగా రప్పించిన ఘనత ఆయనకే దక్కిందని చంద్రబాబు నాయుడు సభాముఖంగా తెలిపారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై ఈ ప్రాంత ప్రజలకు ఉన్న అభిమానానికి జనసేన నాయకులకు అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు టిడిపి అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన తెలిపారు. వైయస్సార్ పార్టీ నాయకులు పీలేరు నియోజకవర్గంలో శ్యాండ్ ల్యాండ్ కబ్జాలకుపీలేరు అడ్డగా మారిందని వాటిని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి రాబడతామని ఆయన తెలిపారు.



## చంద్రబాబు నాయుడి ప్రసంగంతో టిడిపిలో ఉరకలెత్తిన ఉత్సాహం

**- పీలేరు రా..కదలిరా బహిరంగ సభ సూపర్ సక్సెస్**

**- రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,పీలేరు పట్టణంలో రా..కదలిరా బహిరంగ సభ విజయవంతమైందని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. శనివారం జరిగిన ఈ సభకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా,జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారన్నారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఈ సభ వేదిక మీద తాను చంద్రబాబుతో పాలు పంచుకోవడం జరిగిందన్నారు.త్వరలో ఏపీలో జరగబోవు శాసనసభ ఎన్నికలకు సిద్ధం కావాలని అధినేత పార్టీ శ్రేణులను ఆదేశించారన్నారు.జనసేన పార్టీతో కలిసి నియోజకవర్గాల వారీగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారన్నారు.ఈ మూడు నెలలు ఎంతో కీలకమని,నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం మనదేనన్నారు.చంద్రబాబు ప్రసంగంతో తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేసిందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావడంతో పీలేరు పట్టణం పసుపుమయంగా మారిందన్నారు.అంతముందు చంద్రబాబుకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో స్వాగతం పలికారన్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుతోపాటు అన్ని నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జులు హాజరయ్యారన్నారు.

## ప్రొద్దుటూరు ప్రజలకు ఎల్లప్పుడు గుర్తుండాలనేదే తన తపన : ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు ప్రజలకు ఎల్లప్పుడు గుర్తుండాలనేదే తన తపన అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక దువ్వూరు రోడ్డు లో ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 20 లక్షలు విలువచేసే 4 సెంట్ల స్థలం అందజేసి సహాయం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు యూనియన్ తరపున భవన నిర్మాణానికి తనను సహాయం కోరగా వారికి 20 లక్షల విలువచేసే 4 సెంట్ల స్థలం పట్టా భూమి కొనుగోలు చేసి ఇచ్చామని, వారు నిర్మాణం మొదలుపెడితే మరింత సహకరిస్తానని, 2024 ు 29 కాలంలో వారి సంక్షేమం, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల తల్లిదండ్రులు కోల్పోయిన ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుని పిల్లల చదువు, సంరక్షణ, వివాహ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా వారి సహాయం కోసం ఎంపిపి శేఖర్ యాదవ్ 25,000, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పోరెడ్డి సుజాత ఫౌండేషన్ తరపున 50,000 రూపాయల సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ మోషె, టిటిడి బోర్డు మాజీ మెంబర్ మారుతీ ప్రసాద్, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బత్యాల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన పసుపు సైనికులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనివారం పీలేరులో జరిగిన రా..కదలి రా! బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బత్యాల చంగల్ రాయుడు రాజంపేట నియోజకవర్గం నుండి సుమారు 680 పిచిలుక కార్లు,జీపులు,బస్సులు, మినిబస్సులు ఇంకా ఇతర వాహనాల్లో 1000 మోటార్ సైకిల్స్‌లో భారీగా తరలివెళ్లారు.లిఈ బహిరంగ సభలో బత్యాల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో రాజంపేట నియోజకవర్గ ప్రజలు కోల్పోయిన వాటి గురించి, ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పదాధికారులు పాల్గొన్నారు.

## సహాయం చేయడంలోనే తనకు ఆనందం

### -చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పదిమందికి సహాయం చేయడం లోనే తనకు ఆనందం వుంటుందని రాష్ట్ర బిసి నాయకులు, ప్రొద్దుటూరు శ్రీ కృష్ణాలయం ఛైర్మన్, జిల్లా షూటింగ్ బాల్ కమిటీ ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద ఆయన ఆధ్వర్యంలో దాదాపు 800 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ధనం ఎంత సంపాదించిన ప్రజలలో గుర్తింపు రాదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజలు మనను గుర్తుంచుకుంటారని వివరించారు. గత 2 సంవత్సరాలుగా తాను ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తూ ప్రొద్దుటూరు పట్టణానికి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే పేదవారికి సమయానికి ఆహారం అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, ఎల్ఐసి ఏజెంట్ మొండెం రామయ్య యాదవ్, శనివారం సుబ్బరాయుడు యాదవ్, జయచంద్ర యాదవ్, సంగటి రవీంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివ ప్రసాద్, నేలటూరు దస్తగిరి ఆర్.ఎం.పి. వేలటూరు టైలర్ దస్తగిరి, గంగాధర్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, నల్లం రవిశంకర్, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నేడు దువ్వూరు మండల కేంద్రంలోని దువ్వూరు టౌన్‌లో విద్యుత్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపు వేయబడునని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వీరారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దువ్వూరు లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో వున్న చెట్లు కొట్టుతున్నందున, ఆక్కడ విద్యుత్ లైన్లు ఉండడం వలన వాటిని తొలగించి, వేరొక చోటికి మారుస్తున్నందున, విద్యుత్ సరఫరాఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం4 గంటల వరకు నిలిపివేయబడునని ఏ ఈ తెలిపారు, అందుకు వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ వీరారెడ్డి తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
28 జనవరి 2024

## చిట్వేలి టిడిపిలో వర్గ పోరు ఇప్పట్లో సమసేన

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సాధారణ ఎన్నికల సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎలాగైనా ప్రభుత్వం అధికారం లేక రావాలని ప్రయత్నం చేస్తూ కష్టపడుతూ ఉంటే చిట్వేలి తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు ఇప్పట్లో పోయేటిగా లేదు ఇటీవల తెలుగుదేశం పార్టీ తాలూకాలోని కేడర్ మొత్తం చిట్వేలి మండలం తుమ్మచట్లపల్లి హరిజనవాడ తుమ్మ చెట్లపల్లి గ్రామాలలో బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ అనే పథకం సాక్షాత్తు నియోజకవర్గ వర్గపు తెలుగుదేశం కేడర్ మొత్తం పాల్గొంటే తెలుగుదేశంలోని మరో వర్గం మండల నాయకుల సొంత ఊరు అయినప్పటికీ వారు ఆ కార్యక్రమంలో పాల్గొనకపోవడం మండలంలో చర్చాంసి నియమైనది ఎవరికి వారే యమునా తీరే అన్న చందాగా చిట్వేలు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయి తప్ప ఎక్కడా కూడా కలుపుకొని కార్యక్రమాలు చేసిన దాఖలు కనిపించడం లేదు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు లేదా జిల్లా నాయకులు మండలం పైన దృష్టి ఉంచి వర్గ పోరు పోయే విధంగా ప్రయత్నం చేయాలని సామాన్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డ్రైనేజీ పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన



**కలసపాడు మేజర్ న్యూస్ :**కలసపాడు మండలంలోని కలస పాడు గ్రామపంచాయతీలో 30 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి,చేతులమీద శంకు స్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ కలసపాడు మండలానికి సుమారు ఐదు కోట్లకు పైగా అభివృద్ధి కింద ఖర్చు చేశామని అన్నారు. కలసపాడు గ్రామంలో ఉన్న అన్ని వీధులలోని మురికి నీరు అంతటిని డ్రైనేజీ ద్వారా సగిలేరు లోనికి పంపించే విధంగా పైపులైన్ పనులు ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, ఎంపీడీవో మహబూబి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అల్లా ప్రకాష్, వైఎస్ఆర్సిపి మండల ఇన్చార్జి అంకన గురువిరెడ్డి, ఏపీ స్టేట్ లెడ్‌క్యాప్ డైరెక్టర్ మరియు మాజీ జెడ్పిటిసి, సగిలి సుదర్శన్ ,రాజుపాలెం సర్పంచ్, సుధా రామకృష్ణారెడ్డి, జె సి ఎస్ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకుడు నారాయణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు, తెర్లగొల్ల సురేష్, బాలుడు, కలసపాడు, ఎంపీటీసీ కుర్షద్ బేగం, షరీఫ్, ఉపసర్పంచ్ వీరారెడ్డి, కాంట్రాక్టర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పింపిణీ చేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కుట్టు మిషన్లు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్జీవో హోం లో రాష్ట్ర ప్రభుత్వం తరపున కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి, సామాజిక గౌరవం కోసం వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. విద్య, ఆరోగ్యం కోసం ఎంతో ఖర్చు చేస్తోందని తెలిపారు. కుట్టు మిషన్లు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. మేలు చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ జయంతి, వైసీపీ నాయకులు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

## బిసిలకు తెలుగుదేశం ప్రభుత్వంలో సముచిత స్థానం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** బిసిలకు తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే సముచిత స్థానం కల్పిస్తుందని టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం నియోజకవర్గ స్థాయిలో జయహో బీసీ కార్యక్రమం ఆయన అధ్యక్షతన స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అధికారం ఇచ్చింది, బీసీలకు న్యాయం చేసింది, తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, బీసీలను అన్ని రకాలుగా అనగదొక్కాలని ఈ కక్షపూరిత జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ పాలన, ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు పాలన బీసీలకు అన్యాయం జరిగేలానే ఉన్నది తప్ప ఒక బీసీ కూడా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. ప్రొద్దుటూరులో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినందుకు బీసీ నేత నందం సుబ్బయ్యని హత్య చేశారని, అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న బీసీ మహిళను కేవలం పేరుకు మాత్రమే చైర్ పర్సన్ గా చేసి, పాలన మొత్తం ఎమ్మెల్యే కనుసన్నల్లో సాగిస్తున్న వైనం మన ప్రొద్దుటూరులో జరుగుతుందని విమర్శించారు. బీసీలు మేల్కొనవాల్సిన సమయం వచ్చిందని, బీసీలకు సముచిత న్యాయం అందించే తెలుగుదేశం పార్టీని ప్రొద్దుటూరులో మరియు రాష్ట్రంలో గెలిపించుకొని రాజ్యాధికారం బీసీల చేతుల్లోకి మరలా వచ్చేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం అందేలా, బీసీలు ఎన్నుకోబడిన సీట్లలో వారిచే పరిపాలన సాగేలా చేస్తానని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ

## సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి

### -ఆకస్మికంగా గ్రామ సచివాలయం తనికి
### -ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సిబ్బందికి సూచించారు. శనివారం రాయచోటి మండల పరిధిలోని గొర్లముదివీడు గ్రామ సచివాలయాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు.ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు. ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఏఎన్ఎం కు సూచించారు. బాలింతలు,గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి స్కూల్ లలో చదివే చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, రైతుభరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయిన జగన్మోహన్ రెడ్డి

### - చంద్రబాబు నాయుడు తీవ్ర విమర్శ



**పీలేరు మేజర్ న్యూస్:** ఐదు సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారని రాయలసీమను రతనాల సీమగా మార్చుటకు అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు గోదావరి జలాలను శ్రీశైలం ద్వారా రాయలసీమకు మళ్లించుటకు నగరి గాలేరు సృజల స్రవంతి పథకాలను ప్రవేశపెట్టి వేల కోట్ల రూపాయలతో ప్రారంభించారని ఆయన తర్వాత 12500 కోట్ల రూపాయలతో మా హయాంలో నిర్మాణాలు సాగించామని. జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఇంతవరకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా కదలిరా కార్యక్రమంలో భాగంగా శనివారం పీలేరులో జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వర్షాలకు అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి 40 మంది చనిపోయారని 450 కుటుంబాలు వీధిన పడ్డారని వారికి ఒక రూపాయి కూడా సహాయం చేయలేదని టిడిపి నాయకులు ప్రతి ఇంటికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిందని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచకాలు ఇన్ని అన్ని కావని పీలేరు ప్రాంతంలో సుమారు 600 మందిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని చివరికి నన్ను కూడా జైలుకు పంపించారని. 70 రోజుల తర్వాత నిన్ను జైలుకు పంపడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని యుద్ధం ప్రారంభం అయింది అందుకు మేము సిద్ధం నీవు సిద్ధమే నా అని చంద్రబాబు సవాల్ చేశారు. గతంలో నేను ప్రకటించిన విధంగా 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500, తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది చదువుతూ ఉంటే వారి అందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు , దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు యువగలం పథకం కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని. రాయచోటికి చెందిన మాజీ జడ్పీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, రాయచోటి నాయకుడు మండపల్లి ప్రసాద్ రెడ్డి, మైనార్టీ నాయకుడు మౌలానా మహమ్మద్, పీలేరు చెందిన డాక్టర్ మల్లెల రెడ్డి భాష, వారణాసి శ్రీకాంత్ రెడ్డి, పురం రామ్మూర్తి, కోటపల్లి బాబు రెడ్డి, సిబిఎన్ ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ షరీఫ్, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు, మిట్టపైన శివ, స్పోర్ట్స్ మల్లీ, ఆబీద్ షౌకత్ పాల్గొన్నారు.

## 42 మద్యం బాటిళ్ళు స్వాధీనం

**రాజుపాళెం,మేజర్ న్యూస్:** ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజుపాళెం ఎస్ ఐ తులసి నాగప్రసాద్ అక్రమంగా మద్యం బాటిళ్లు అమ్మకాలపై విస్తృత దాడులు నిర్వహిస్తున్నారు. శనివారం వెలవలి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కమ్ము సాబ్ గారి మహబూబ్ బాషా పై కేసు నమోదు చేసి అతని వద్ద నుండి 42 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు మండలంలో అక్రమ మద్యం వ్యాపారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్ ఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రమంగా మద్యం విక్రయించరాదన్నారు. గత 25వ తేదీ కూడా గాదెగూడరు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు అంతేకాకుండా అర్కటవేముల గ్రామంలో మంగతాయి జూదమాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ3,150 వేల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు



## సూర్య దినపత్రిక వార్తకు స్పందన



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని ఎస్డబ్ల్యూపీసీల పనితీరు నీళ్ పరికరాలు ఫుల్ పంపిణీ ఎప్పుడో శీర్షిక నా ఇటీవల వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే సూర్య పత్రికలో వార్త వచ్చిన వెంటనే సంబంధిత అధికారి స్పందించి తడి చెత్త పొడి చెత్త సేకరణకు ఉపయోగించే పరికరాలు అయిన బుట్టలు పంపిణీ చేయడం మండల ప్రజలు హర్షిస్తున్నారు సమస్య ఎక్కడ ఉంటే అక్కడ అధికారులు పరిష్కారంలో తన వంతు ప్రయత్నం చేయాలని ప్రజల కోరిక చిట్వేలి సూర్య పత్రిక సమస్యలను ఎత్తిచూపడంలో ముందంజలో ఉన్నారని ప్రత్యేకంగా సూర్యాపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు పంచాయతీ విస్తరణ అధికారి మాట్లాడుతూ ఇప్పటికే చాలా పంచాయతీలలో పంచాయతీ సర్పంచులు అధికారులకు బుట్టలు అందజేశామని ఇంకా కొన్ని పంచాయితీలు మాత్రమే ఉన్నాయని తొందరలో వారికి కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com



# అందరి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం



– జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోప్రతి ఒక్కరూ ఆర్యోగంగా ఉండాలని ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగింది అని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశి భూషణ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చింతకుంట 1 సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చింతకుంట ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ సురేష్ బాబుల అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి జగనన్న సురక్ష 2 కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు దన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యం అందించాలనే ఆలోచలతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూసద్వినియోగం చేసుకో వాలని సూచించారు. సురక్ష కార్యక్రమం మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఆలోచనలో భాగంగానే, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏవరికి ఆలోచన లేని విధంగా మన గొప్ప వరం లాంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేసి రాష్ట్ర ప్రజ లకు వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్య తనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా కార్పొరేట్ వైద్యాన్ని పేదల ఇంటి ముందుకే తీసు కురావడం అనే కార్యక్రమాన్ని జరిగిం దన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2 శిబిరంలో డాక్టర్యం. నాగయ్య,డాక్టర్శ్రీలలిత, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 430 మందికి వారికి సంబంధించిన 11 రకాల పరీక్షలనుకూడా నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అలాగే కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి కంటి పరీక్షలు నిర్వహించారు. 27 మందికి పరీక్షలు నిర్వహించారు. అందులో కంటి అద్దాలు 26 మందికి అవసరమని నిర్ధారించారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి నాగేంద్రబాబు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, మండల ఆరోగ్యవిస్తరణఅధికారి రాజగోపాల్ , సూపర్వైజర్లు శాంత కుమారి, మేరి సువర్ణ, వైయస్సార్ హెల్త్ సెంటర్ సుధా, ఏఎన్ఎం శివకుమారి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష -2 వైద్య శిబిరం**



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మండలం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సోములవారి పల్లె రెండవ సచివాలయ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఈశ్వర రెడ్డి నగర్ నందు వైద్యాధికారి డా. మహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం వైద్య శిబిరం లో 412మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్య లకు డా.మహాలక్ష్మి జనరల్ మెడిషన్డా ఫర్జానా డెర్మటాలజిస్టు డా. అనూష ఈ యన్ టీ, ఆప్తాలిక్ ఆఫీసర్ కె.జే.రఘురామిరెడ్డి తేజ కార్యక్రమంలో సేవలను అందించారు.మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ను వైద్య ఆరోగ్య శాఖ డీ.పీ.యం.ఓ డా.శశిభూషణ్ రెడ్డి మండల ఇంచార్జియం.పీ.డీఓరామచంద్రారెడ్డి పర్యవేక్షించారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శి హరినాథ ,శివకేశవ, సీహెచ్ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ , ఆరోగ్య సిబ్బంది శ్రీధర్,గంగతులసీ గాయత్రి శిరీష నీనా రేచల్ ,నరసింహ గంగాధర్ నాగేంద్ర చంద్ర శేఖర్ సుబ్బయ్యఅరుణ ఉమ డీఈఓ ప్రసన్న సచివాలయ సిబ్బంది రామతులసీ వెంకట సుబ్బయ్య వంశీక్రిష సుబ్బరాయుడుమురళీక్రిష్ణసురేష్ ఆషా కార్యకర్తలు కరుణ సాలమ్మ చంచమ్మ శ్రీదేవి పాల్గొన్నారు.

# మంచిని చెప్పడమే మన ముందు ఉన్న లక్ష్యం

జగన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి -వైకాపా ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమాన్ని ఆశిస్తూ అందించినటువంటి మంచిని చెప్పడమే మన ముందు ఉన్న లక్ష్యం అని రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని ఏపీ రాష్ట్రసివిల్సప్లైస్డైరెక్టర్గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమిలిలో మూడు లక్షల జనాభాతో ఎన్నికల సమరానికి సిద్ధం అంటూ నిర్వహించినటువంటి కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, రానున్న కాలంలో వైకాపా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రప్రజలంతాఎదురుచూ స్తున్నారని రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు అందుకునే విషయంలో ఇప్పటికే పలు సర్వేలువైకాపాకుమద్దతుగా నిలచడం జరుగుతుందని, ఏది ఏమైనప్పటికీ ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప పాదయాత్రను చేపట్టి ఆనాటి ప్రజల కష్ట నష్టాలను స్వయంగా తెలుసుకొని పాదయాత్రలో దేవుడు ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆర్థికపరిస్థితులు అనుకూలించకపోయినా, కరోనా లాంటి విపత్కర



పరిస్థితి వెంటాడిన చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో చెప్పినటువంటి హామీలన్నీ, అమలు చేయాలన్న సంకల్పంతో నవరత్నాలలో పేర్కొన్నటువంటి మహిళ సాధికారికత, ఆరోగ్య సేవలోపెంపు, విద్య, వైద్య ప్రమాణాలను మెరుగు పరచడం ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల, రైతాంగ సంక్షేమం, రాష్ట్రఅభివృద్ధితోపాటు మరిన్ని సంక్షేమా లను చెప్పిన సమయానికి చెప్పినట్లు చేసి చూపించి ,ఇప్పటికే ప్రజల మద్దతులు పొందడం జరిగిందని, వాటి ఫలితాలే నేడు సర్వేల ఆధారంగా బయటికి రావడం జరుగుతుందని, ఇవేవీ కల్పితాలు కావు అని సత్య దూరానికి దగ్గరలో ఉన్న అంశాలే అని, కానీ ఇటువంటి వాటికి భిన్నంగా వ్యతిరేకంగా ప్రతిపక్షాలు వాటి అనుకూలమైనటువంటి ఎల్లో మీడియా రాష్ట్రంలో ఏదో ప్రతిరోజు ఏదో ఒక విషయాన్ని ప్రాతిపదికగా తీసుకొని అబూత కల్పనలతో భ్రమలు సృష్టిస్తున్నారని, ఇవేవీ నిజాలు కావు అని, కేవలం ప్రజలకు అందించిన మంచి ద్వారా మాత్రమే మనకు అవకాశాలు ఉంటాయి అన్న జగనన్న ఆలోచన అత్యున్నతమైనదని వాటికి అనుకూలంగానే అభ్యర్థుల ఎంపికలో అర్హత గల వారిని సామాజిక సమీకరణాల కోణంలో ఆలోచిస్తూ ప్రజా మద్దతు గల వారికే అభ్యర్థులుగా నియమిస్తూ, ఇప్పటికే వైకాపా విజయం సాధించే అంశాలను మాత్రమే పరిగణములోకి తీసుకొని అమలుపరుస్తున్నారనిముఖ్యమంత్రికి ఆలోచనలకు అనుగుణంగానే పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పనిచేసే ప్రజా సంక్షేమాన్ని ఆశించే జగనన్నప్రభుత్వంమరోసారిఅందలం ఎక్కే విధంగాకృషిచేయాల్సినటువంటిబాధ్యత మన అందరిపై కలగని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డికి విద్యార్థులు ఘన సన్మానం

**కడప బ్యూరో మేజర్న్యూస్ :** అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2022-2023 విద్యా సంవత్సరంలో దాదాపు 92 వేల మంది విద్యార్థులకువిద్యగురించిమోటివేషనల్ ప్రేరణాత్మక మైన క్లాసులు ద్వారా పలు సూచనలు సలహాలు అందజేస్తూ, అవగాహన పరచడం జరిగిందన్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుపై శ్రద్ధ పెట్టి పట్టుదలతో ఉత్తమ విద్యను పొందాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా వారి ఆశయాలను , కోరికలను నెరవేర్చి, భారతదేశం గర్వించేలాగా హాయ్ కి చేరుకోవాలన్నారు.జిల్లా ఉత్తమ అధికారిగా 5 సార్లు అవార్డు రావడం నా కష్టానికి ఫలితం దక్కిందని రానున్న కాలంలో విద్యార్థుల కోసం మరియు సమాజానికై మరింత ఉత్సాహంతో పనిచేస్తానన్నారు.అలాగే మౌలానా సొసైటీ అధ్యక్షుడు షబ్బీర్ మాట్లాడుతూ భారతదేశం 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల శుభ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిజయరామరాజు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్అంబవరం ప్రభాకర్ రెడ్డి ఈ విద్యా శాఖకు జిల్లాకేగర్వకారణంఅన్నారు.ఇలాగే గత 5 సంవత్సరాల నుండి 5 సార్లు జిల్లా ఉత్తమ అవార్డులు



రావడంప్రశంసనీయమన్నారు.భవిష్యత్తులో ఇలాగే మరిన్నిఉత్తమపురస్కారాలుదక్కాలని కోరారు. కార్యక్రమంలోసిఆర్ఐసుబ్బారెడ్డి చారి టబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సిఆర్ఐ సునీల్ జయంత్, నిహార్ స్కిల్ సెంటర్ రీజినల్ మేనేజర్విద్యార్థులు పాల్గొన్నారు..

# వైయస్సార్ బీమా చెక్కుల పంపిణీ

పేద కుటుంబాలకు ఉపశమనం కలిగించే చర్యలు సంతోషకరం

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్న్యూస్ :** కుటుంబ ఆధారం కోల్పోయినటువంటి పేద కుటుంబాలకు ఉపశమనం కలిగించే చర్యలు సంతోషకరమని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల పట్టణ పరిధిలోనినగిరిగుట్టలోఇటీవల కుటుంబ పెద్దలు సహజ మరణం కారణంగా వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునే చర్యల్లో భాగంగా ప్రభుత్వం చేపట్టినటువంటి వైఎస్ఆర్ బీమా పథకం కింద బాధితులైనటువంటి శ్రీ కంటేశ్వరి మరియు ఫక్రూనబికి వైయస్సార్ బీమా ద్వారా అందించినటువంటి లక్ష రూపాయల మొత్తాన్ని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న, కిషోర్, కోడి రమణ, ఖాదర్ బాషా మరియు వైకాపానాయకులుపద్మనాభరెడ్డి, కొండయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు అందిస్తాం

ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లు ఉచితం



జె కొటాలపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న సరస్వతి

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు అందిస్తామని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి తల్లి సరస్వతి అన్నారు శనివారం నియోజకవర్గ పరిధిలోనిపెద్దమొడియం మండలం జె కొట్టాలపల్లె బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ “”కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి చదిపిరాళ్ళ సరస్వతమ్మ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు అందిస్తారన్నారు.దీపం పతం కింద ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు.మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు.సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా, తన కొడుకును ఎమ్మెల్యేగా గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో కొట్టాలపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్లకు అండగా ఉంటాం

– టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి

**వేంపల్లె మేజర్న్యూస్:** ఎలక్ట్రీషియన్లకు ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందనిపులివెందులటిడిపిఇంఛార్జిమారెడ్డిరవీంద్రనాథ్ రెడ్డి భరోసానిచ్చారు. శనివారం స్థానిక ఎలక్ట్రీషియన్స్ కార్యాలయం వద్ద ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో ఎలక్ట్రీషియన్లకు, చేతివృత్తి దారులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు, పనిముట్లు పంపిణీచేశామన్నారు.వైకాపాపాలనలోఎలాంటిరుణాలు లేవని ఆరోపించారు. అలాగేటిడిపిఅధికారంలోకివస్తేఎలక్ట్రీషియన్ల కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రమాదవశాత్తుగాయాలైనవారికుటుంబాలకు భీమా కల్పించి ఆదుకుంటామని హామీఇచ్చారు.అంతేకాకుండాఎలక్ట్రీషియన్ల సమస్యలను అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే ఎలక్ట్రీషియన్లందరూ టిడిపికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీనేత ఎన్ఎస్ దర్బార్, ఎలక్ట్రీషియన్ నేతలు జిలాన్, మునికుమార్, మహమ్మద్ గౌస్, యస్దాని, బాబాఫకృద్దీన్, అల్లాని తదితరులు పాల్గొన్నారు.



# క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లకు శిక్షణ



శిక్షణలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మైలవరం పెద్దముడియం మండలాలకు చెందిన క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి శివనాథరెడ్డి అన్నారు ఆయన పర్యవేక్షణలో శనివారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యలయంలో జమ్మలమడుగు,మైలవరం,పెద్దముడియంమండలాలకుచెందిన క్లస్టర్, యూనిట్,బూత్ కన్వీనర్లకు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి శివనాథ రెడ్డి, పర్యవేక్షణలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ ట్రైనర్ గా ఇంటిగ్రేటెడ్ శిక్షణకార్యక్రమంనిర్వహించిబాబుషూరిటీభవిషత్ గ్యారంటీ, పోల్ మేనేజ్మెంట్ ఓటర్ వెరిఫికేషన్,మనటిడిపితదితర అంశాలపైన శిక్షణ,అవగాహన కల్పించడంజరిగింది,శిక్షణలోపాల్గొన్నప్రతిఒక్కరుఅవగాహన కలిగి ఉండాల ని తెలిపారుశిక్షణనదారులుపక్రుద్దీన్,సుమంత్,తెదేపా నాయకులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న మూడు మండలాల కార్యకర్తలు

# పులివెందుల శిల్పారామంలో ఆడిషన్స్



**పులివెందుల రూరల్ మేజర్న్యూస్ :** శ్రేష్ట సాధాని పిక్చర్స్ వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రానికి నూతన నటీనటులకు అవకాశం కల్పించే ఉద్దేశంతో పులివెందులలోని శిల్పారామం లో ఆడిషన్స్ ఏర్పాటు చేశామని మా ఊరి సినిమా హీరో పులివెందుల మహేష్ అన్నారు. ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే ఈ సినిమాలో పులివెందుల మహేష్ నటించనున్నారు రాయలసీమలో ఎంతో టాలెంట్ గల నటీనటులు ఉన్నారని వారికి అవకాశం కల్పించడమే మా ముఖ్య ఉద్దేశమని సినిమా డైరెక్టర్ చంద్ర భాను అన్నారు ఈ ఆడిషన్స్ లో దాదాపు చుట్టుపక్కల జిల్లాల నుండి 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, మహేష్ కి మెంబెర్స్ రాఘవేంద్ర, పటాన్, శివ, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని తిమ్మిశెట్టిపల్లి పంచాయతీలోని తిమ్మిశెట్టిపల్లి , కంద్రిగ, రెడ్డివారిపల్లి చెందిన యువకులు శనివారం ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ద్వజా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనను శాలువాలతో పూల బుకేతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు.మంచికి మారుపేరుగా వెలుగొందుతున్న ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు. అనంతరం పంచాయతీలలోని క్రికెట్ కిట్టు కోసం, యువ కులు కోరడంతో 15 వేలు రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మూడు పంచాయతీలలోని యువకులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ దేవరాయుల పాలన నేటి పాలకులకు ఆదర్శనీయం

– బలిజ సేవా సమితి వ్యవస్థాపకులు బీపీఎల్ విజయ్ కుమార్

**మదనపల్లె,మేజర్న్యూస్ :** భారతదేశ రాజులలో గొప్ప పరిపాలన దక్షుడు మహా చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయులని,ఆయన పాలన ఈనాటి పాలకులకు ఆదర్శమని బలిజ సేవా సమితి వ్యవస్థాపకులు బీపీఎల్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని మదనపల్లి పట్టణంలోని మల్లికార్జున సర్కిల్ వద్ద గల రాయల వారి విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగావిజయ్కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత విజయనగర రాజులకు దక్కుతుందన్నారు.ముఖ్యంగా శ్రీకృష్ణదేవ రాయలు ప్రజా రంజకమైన పాలన అందించిన గొప్ప చక్రవర్తి అని కొనియాడారు.అనంతరం జింకా వెంకటా చలపతి మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం శ్రీకృష్ణదేవరాయలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కితాబునిచ్చారు.ముఖ్యంగా వ్యవసాయ అభివృద్ధి కోసం అనేక చెరువులు, బావులు, కాలువలు త్రవ్వించారన్నారు.అంతే కాకుండా దక్షిణ భారతదేశంలో అనేక అద్భుతమైన ఆలయాలను నిర్మించారన్నారు.ఆయన స్వయంగా కవి కావడంతో ఎన్నో గ్రంధాలను రచించారని, అందులో ఆముక్త మాల్యద ఎంతో ప్రసిద్ధిగాంచిందన్నారు.దేశ భాషల యందు తెలుగు లెస్స అని తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారన్నారు.దేశ చరిత్రలో శ్రీకృష్ణ దేవరాయల పాలన ఓ స్వర్ణ యుగమని ఆయన అభివర్ణించారు.బలిజ సేవా సమితి అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్, జింక వెంకట చలపతి,శ్రీరామ హరిహరణ్ పగడాల సూర్య నారాయణ,శ్రీనివాసులు,పూల నాగరాజు,రమణ,మోహన్తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించిన విదేశీయులు

**కలసపాడు మేజర్న్యూస్ :** కలసపాడు మండలంలో ఉన్న స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్మీడియంఉన్నత పాఠశాలను విదేశీయులు సందర్శించారు. ఈ సందర్భంగా పాంశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి మాట్లాడుతూ, జిల్లాల మారుమూల మండలమైన కలసపాడు నందు ఎఫ్ సి ఎం ఫౌండేషన్ టామ్ గీతా చేసిన కృషి ఫలితముతో చాలామంది వెనుకబడిన విద్యా ర్థులు ఈనాడు ఇంగ్లీష్ మీడియంలో చదువుకొని సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తూ మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆమె తెలిపారు. పాఠ శాలకు సహాయం అందించిన విదేశీ యులకుఎఫ్సిఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన టామ్గీతా దంపతులకు, ఎఫ్సిఎన్ కోశాధికారైన శ్రీనివాసులకు, ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు భారతీయ సాంప్రదాయ పద్ధతిలో సాంస్కృతిక కార్యక్రమా లు చేశారు





# అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదే లేదు

భారీ అక్రమ మద్యం స్వాధీనం – సీఐ చాంద్ బాషా

**వేంపల్లె మేజర్ న్యూస్:**గోవా రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. శనివారం స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద అక్రమమద్యం సరఫరాపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. దీంతో వేంపల్లె పట్టణంలోనీ ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో టీ అంగడి నిర్వహిస్తున్న మోపూరి గంగులయ్య వద్ద అక్రమ మద్యం పట్టుబడినట్లువివరించారు. పోలీసుల కథనం మేరకు వేముల మండలం, కొండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోపూరి గంగులయ్య వేంపల్లె పట్టణం, ఉర్దూ షాదిఖాన ప్రాంతంలో నివాసముంటున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో టీ అంగడి నిర్వహిస్తున్నారు. అయితే టీ షాపు ద్వారా వచ్చే ఆదాయంకుటుంబఅవసరాలకుసరిపడాల ేనందున.. ఇలా అక్రమ మద్యాన్ని తక్కువ ధరకు గోవా నుంచితెచ్చిఇక్కడ అధిక లాభాలకు అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని, గోవా నుంచి వేంపల్లెకు తెచ్చుకొని అమ్మేవాడు. ఈ నేపథ్యంలో గత మూడు రోజుల క్రితం ముద్దాయి మోపూరి గంగులయ్య గోవాకు వెళ్లి అక్కడ వివిధ మద్యం దుకాణాల్లో మొత్తం 164 బాటిళ్లను రెండు బ్యాగులతో గోవా నుంచియర్రగుంట్లకు రైలు ద్వారా..అలాగేఅక్కడి నుంచి వేంపల్లెకు తీసు కొచ్చి..శనివారం వాటిని అమ్మేందుకు వెళ్తుండగా హనుమాన్ జంక్షన్ వద్ద అదుపులోకితీసుకునిఅరెస్టు చేసినట్లు వెల్లడించారు. అనంతరం ముద్దాయిని కోర్టుకు హాజరు పరిచినట్లు పోలీసులు వివరించారు. అలాగే కేసులో పాల్గొన్న పోలీసు సిబ్బందికి రివార్డు అందజేశామనిసిఐ చాంద్ బాషా తెలిపారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేదే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్,ఏఎస్సై శ్రీనివాసమూర్తి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# మాచుపల్లి గ్రామంలో రైతు సదస్సు,వ్యవసాయ ప్రదర్శన





**సిద్దవటం మేజర్న్యూస్ :** సిద్దవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో శనివారం ఏరువాక కేంద్రం, ఊటుకూరు, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి నుండి నియమించబడిన 23 మంది ఫైనల్ ఇయర్ అగ్రికల్చర్ డిగ్రీ విద్యార్థులు రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హైడ్రోఫోనిక్, సమగ్ర వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీ, డ్రమ్ సీడర్ టెక్నాలజీ, ఎలుకల సమగ్ర యాజమాన్యం, సోలార్ ఫెన్సింగ్ లాంటి అధునాతన సాంకేతికత గురించి మోడల్స్ చార్ట్ ల ద్వారా విద్యార్థులు వివరించారు. ప్రస్తుత పంటలతో రైతులు ముఖ్యంగా వరి, వేరుశనగ, మినుము, నువ్వులు లాంటి పంటలలో మేలైన రకాలు, పురుగులు, తెగుళ్ళు,కలుపు యాజమాన్యం లాంటి అంశాలలో సమస్యల గురించి గ్రామస్తులు శాస్త్రవేత్తలతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం క్రింద వీరు గత మూడు నెలలుగా మానుపల్లి గ్రామం, బుడ్డాయ పల్లె గ్రామం మరియు కొలుముల పల్లి గ్రామాలలో నివాసముంటూ రైతుల పొలాల్లో ప్రతిరోజూ సందర్శిస్తూ, రైతు భరోసా కేంద్రాలలో జరిగే కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా



మాచుపల్లి గ్రామం నుండి అభ్యుదయ రైతులు, మహిళా రైతులు, నాచురల్ ఫార్మింగ్ రైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా తిరుపతి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి,కళాశాల,తిరుపతిఅసోసియేట్ డీన్, వ్యవసాయగౌరవఅతిథిగా ఊటుకూరు, ఏరువాక కేంద్రం, కో–ఆర్డినేటర్ డాక్టర్ టి. మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం పోగ్రాం కో– ఆర్డినేటర్ డాక్టర్ వి వీరయ్య, ఊటుకూరు డాక్టర్ యం. జాన్సన్, ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త, ఎ. ఆర్. యస్, బద్వేల్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ యం. నాగరాజు, శాస్త్రవేత్త డాక్టర్ పి. శ్రీవల్లి, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వి. శైలజ, ఏరువాక కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ యస్. రామలక్ష్మి దేవి, మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి యం. భాస్కర్ రెడ్డి, నాచురల్ ఫార్మింగ్ జే. చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల 18వ రాష్ట్ర మహాసభల గోడ పత్రాలు ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల 18వ రాష్ట్ర మహాసభలు జిల్లా కేంద్రమైన కడప నగరంలోని జడ్పీ హాల్ నందు నిర్వహిస్తున్న సందర్భంగా సంఘ ప్రెసిడెంట్ పీవీ మురళీమోహన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో గోడ పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మురళీ మోహన్ మాట్లాడుతూవిద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి 18వ రాష్ట్ర మహాసభలు ఈనెల 29వ తేదీన కడప నగరంలోని జడ్పీ హాల్ నందు జరగనున్నాయని, మొట్ట మొదటి సారి కడప వేదికగా ఈ మహాసభలు జరుగుతున్నట్లు, కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్‌కృష్ణయ్య,రాష్ట్రఅధ్యక్షులు జీకే వీర భద్రయ్య,రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎంరా మకృష్ణవిచ్చేస్తున్నారని వివరించారు. తమ ప్రధానడిమాండ్లైనకాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిపిఎస్ రద్దు చేయాలనే అంశాలపై చర్చ, అనంతరం 20204 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘ ఉద్యోగ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు చీరలు పంపిణీ..


చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక టమోటా మార్కెట్ యార్డ్ లో శనివారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ చేతుల మీదుగా 500 వందల మంది ఆడపడుచులకు చీరలు,గాజులు, పసుపు కుంకుమ పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయి లీల, సర్పంచ్ రహమత్ బి, ఎంపీటీసీ, పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఐసి ఫైనల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన నందలూరు విద్యార్థులు

**నందలూరు మేజర్‌న్యూస్:** ఎన్ఎస్ఐసి (నేషనల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ చాలెంజ్) ఇండియా కంపిటీషన్ లో నందలూరు గొబ్బిళ్ళ అక్షర స్కూల్ కు విద్యార్థులు అఫ్రీన్, ఆర్షియా తస్లీమ్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్లు గొబ్బిళ్ళ త్రినాథ్, శ్రీనాథ్ లు మాట్లాడుతూ 2023-24 సీజన్ 7లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మొదటి దశలో 2500 టీమ్స్ పైగా పాల్గొనగా మన ఆంధ్ర ప్రదేశ్ నుంచి రెండు టీమ్స్ మాత్రమే రెండవ దశకు చేరుకోవడం, అందులో ఒకటి మన గొబ్బిళ్ళ అక్షర స్కూల్ కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చేపట్టిన అక్షర అస్త్ర, కవచ సస్టైనబుల్ అగ్రికల్చర్ టిల్లేజ్ మొదటి దశలోనే మొదటి స్థానం లో నిలిచింది అని తెలియజేశారు. ఈ నేల 23, 24 తేదీలలోబెంగుళూరులో జరిగిన ఫైనల్స్‌కి అఫ్రీన్, ఆర్షియా తస్లీమ్ వారి మెం టార్ వర ప్రసాద్ కరెస్పాండంట్ గొబ్బిళ్ళ శ్రీనాథ్ టీం హాజరు అయ్యారు అని తెలిపారు. ఈఫైనల్స్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలనుంచి 40 టీమ్స్ పాల్గొ నగా,ఈ కంపిటీషన్‌లో ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాలలోని ప్రముఖులు జ్యూరీ మెంబెర్స్‌గ ఉండడం అందులో నాసా సైంటిస్ట్, దేశవ్యాప్తంగా వివిధ కంపెనీల సీఈఓ లు ఉండటం గొప్ప విషయం అని తెలియజేశారు. తమ విద్యార్థుల ప్రాజెక్ట్ అక్షర అస్త్ర జ్యూరీ మెంబెర్స్ ని విశేషంగా ఆకట్టుకుంది అని అన్నారు. జ్యూరీ మెంబెర్స్ తమ విద్యార్థుల అస్త్ర, కవచ పరికరాలను పరిశీలించి ధరించి అభినందించడం విశేషం అని అన్నారు. కాగా ఆల్ ఇండియా లెవెల్ లో మొదటి బహుమతి గోల్డ్ మెడల్, కాష్ రివార్డ్ 50వేలరూపాయలు గెలుచుకున్నారు అని అన్నారు. ఈసందర్భంగాఅక్షర స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



ఎన్ఎస్ఐసి ఫైనల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

# కుల జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ ఆదేశం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కుల జనగణనను పకడ్బందీగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.ఇందులో భాగంగా శనివారం మదనపల్లి మండలం తట్టివారి పల్లి పంచాయతీ,నిమ్మనపల్లి మండలం రాచవేటి వారిపల్లె పంచాయతీలలో జరుగుతున్న కుల జనగణన సర్వేను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలతో పాటు,కుల జనగణన నిర్వహించడం ఆనవాయితీ అన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కుల జన గణనకుశ్రీకారంచుట్టిందన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఈ క్యాస్ట్ సర్వే వేగంగా జరుగుతోం దన్నారు.ఈ సర్వే చేసే సమయం లో పేర్లు,ఉప కులం, ఆధార్ కార్డు సంఖ్యను సక్రమంగా పొందుపర చాలన్నారు.ఈ సర్వేని వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సమన్వయం చేసుకొని నిర్దేశం చిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం తట్టివారి పల్లి పంచాయతీ సర్పంచి సిద్ధల దీపా వేమారెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో కుల జనగణను పకడ్బందీగా,శరవేగంగా జరుగుతోంద న్నారు.ఇందుకు సచివాలయ సిబ్బంది,అధికారులు ఎంతో సహకరిస్తున్నార న్నారు.ఈ కార్యక్రమంలో రాచవేటివారి పల్లి సర్పంచ్ సుబ్రహ్మణ్యం,సర్పంచ్ మదనపల్లి ఈవోపీఆర్డీ వెంకట సుబ్బయ్య, నిమ్మనపల్లి ఈవోపీఆర్డీ చలపతిరావు,తట్టివారిపల్లి స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ సచి వాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

## ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఈ దినము అనగా 27.01.2024 వ తేదీన ఉదయం 10 గంటలకు పులివెందుల ప్రభుత్వ జూనియర్ కాలేజి నందు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై సి.ఐ సురేష్ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, సరైన రికార్డ్స్ ను కలిగివుండాలని ,బైకుకారు నడుపుసమయములో తప్పకుండా హెల్మెంట్, సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించవలెను సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 50 కిలోల గంజాయి స్వాధీనం

## రూరల్ సీఐ గోవింద్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** అద్దాలమర్రి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద శనివారం వాహనల తనిఖీల్లో 50 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ గోవింద్ రెడ్డి వెల్లడించారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నుంచి సత్యసాయి జిల్లా గోరంట్ల ప్రాంతానికి కారులో సరఫరా చేస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వీరు సత్యసాయి జిల్లా రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ చిన్నమల్లికార్జున, కూనకుంట్ల గ్రామానికి చెందిన భీంపేటవెంకట నారాయణ, అలాగే గంజాయి రవాణాకు సహకరించిన మరో ముగ్గురిపై ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్కేవ్యాలీ ఎస్సై రంగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధలకు,అభాగ్యులకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యం అంటున్న వివేకానంద సేవ ఆశ్రమం



**కాశీనాయన మేజర్ న్యూస్ :** వాసు నాయన మండలం ఓబులాపురం గ్రామ సమీపంలోని సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవా ఆశ్రమం , వృద్ధులకు కుటుంబాలకు దూరమై ఆదుకునే దిక్కులేక, ఆదరణ లేక ఆకలితో అలమటించే అభాగ్యుల కోసం తాము అన్ని రకాల వసతులతో ఆశ్రమాన్నిసిద్ధంచేశామని, అవసరమైనవారుఆశ్రమం లో చేరి నిశ్చింతగా ఉండవచ్చని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దాతల సాయంతో ఒక ఎకరా విస్తీర్ణంలోపట్టణానికి దూరంగా, ప్రకృతికిదగ్గరగాఆహ్లాదకరమైనవాతా వరణం లో కాశినాయన మండలం ఓబుళాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున వివేకానంద సేవాశ్రమాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఏ దిక్కు లేని అభాగ్యులకు ఉచితంగానే ఆశ్రయంకల్పించివారికిసేవచేసేందుకుతాము సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆశ్రమంలోచేర్పించాలనుకున్న, చేరాలనుకునే వారు 8897 292237, 9346850854 నెంబర్లను సంప్రదించాలని రామకృష్ణారెడ్డి తెలిపారు



# ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించండి

## ఆర్జేడీయం వెంకట కృష్ణారెడ్డికి వినతి పత్రం



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప ఆర్జేడీ యం. వెంకట కృష్ణారెడ్డిని, వారి కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబుళపతి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హెచ్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా ప్రసాద్ రెడ్డి, హేమ సుందర్‌రెడ్డితదితరులుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పిజిటి , టిజిటి ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారించారు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలనివినతిపత్రంసమర్పించారు. ఉపాధ్యాయులు సర్వీస్ మ్యాటర్ అన్ని సకాలంలోపూర్తిచేసేవిధంగాకడపరీజనల్‌పరిదిలోని8జిల్లాలు డిఇఓలకు సూచనలుసలహాలుఇవ్వాలనివినతిపత్రంసమర్పించారు. అందుకుఆర్జేడీసాను కూలంగాస్పందించారు,అని వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు

# 67వ జాతీయ అండర్ 14 జాతీయ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ భారీ ర్యాలీ




**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం సాయంత్రం జాతీయ అండర్ 14 బాలికల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించటం అయినది ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఆకెపాటి అమర్నాథ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ శ్రీ పోలా శ్రీనివాసులు రెడ్డి , రిపే భానుమూర్తి రాజు , డిప్యూటీ డీ ఈ ఒ శ్రీమతి వరలక్ష్మి యస్ జి యఫ్ సెక్రటరీ శ్రీమతి వసంత మరియు వివిధ రాష్ట్రాల కబ్బడి కోచ్ లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు . వీరిని స్థానిక విద్యాసంస్థల విద్యార్థులు దారి పొడుగునా ఘనంగా స్వాగతించారు



# టిడిపి పై బురద చల్లడం మానండి

వాస్తవాలను చూసి మాట్లాడండి - మీడియా సమావేశంలో ఎల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి

- రెండు చోట్ల ఓట్ల నమోదు జరిగింది వాస్తవం కాదా



**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే తనయుడు చింతకొమ్మదిన్నె జెడ్పిటిసి సభ్యులు నరేన్ రామానుజుల రెడ్డి రెండు చోట్ల ఓటు నమోదు వాస్తవం కాదా టిడిపి పార్టీ పై బురద చల్లడం మానుకోవాలని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతు అధ్యక్షులు చాపాటి ప్రభాకర్ రెడ్డిలో హితువు పలికారు శనివారం టిడిపి పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక్కో ఓటు కోసం ఒక్కొక్క రకమైన సమాచారం ఇచ్చి యుక్త వయసులో ఉన్న ఫోటోలను అందించి రెండు చోట్ల ఓట్లు నమోదు చేసుకున్న వ్యక్తిని విమర్శించకుండా టిడిపి వారిపై మాట్లాడడం తగదు అన్నారు రెండు చోట్ల ఓట్లు నమోదైన విషయాన్ని టిడిపిపార్టీ తరపున తాము ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు ఈ విషయంపై చెన్నూరు మండలం తాహశిల్దార్ విచారించి ఒకచోట ఓటు హక్కును కలిగి ఉండేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు అన్నారు. ఒక ఎమ్మెల్యే తనయుడే ఇలా రెండు చోట్ల ఓటర్ గా నమోదు చేస్తే నియోజకవర్గ స్థాయిలో వైసిపి పార్టీ వారు ఇలాంటి ఓట్లను ఎన్ని నమోదు చేయించుకున్నారో తెలియడం లేదన్నారు ఇప్పటికైనా ఎన్నికల అధికారులు ఇలాంటి రెండేసి ఓట్లపై చర్యలు తీసుకొని అక్రమ ఓటర్ల నమోదును తొలగించాలని విజ్ఞప్తిచేశారు ఈ కార్యక్రమంలో కమలాపురం టిడిపి మండల అధ్యక్షులు శిరిగిరెడ్డి రాఘవరెడ్డి వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి కరీం ఎస్సి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కోపిల మెరిన్ ప్రసాద్ శేషారెడ్డి పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# మానవత్వం పరిమళించిన వేళ

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పేద విద్యార్థికి 5000 రూపాయల సహాయం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో సమాజ సేవకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమకు తోచిన విధంగా ప్రజలకు చిట్వేలులో అనేక రకాలుగా సేవలు చేస్తున్న విషయం విధితమే. సూర్య పత్రిక ప్రత్యేక విషయాన్ని శోధించగా చర్మ వ్యాధితో బాధపడుతున్న సాదక్ వల్లి వ్యక్తి చిన్న వయసులోనే అమ్మానాన్న చనిపోవడంతో అతని జీవన విధానం అస్తవ్యస్తగా ఉండేది.ఉండను ఇల్లు లేక అతను దగ్గరలో ఉన్న ఒక దర్గాలో రాత్రిపూట నిద్రించేవాడు. ఈ విషయాన్ని గమనించిన గోవిందయ్య సారు కుమారుడు ప్రసాద్ తనకి అన్ని రకాలుగా చేదోడువాదోడుగా ఉంటూ దాదాపు ఆరు సంవత్సరాల నుండి ఎవరో ఓ అనాథ వ్యక్తికి దగ్గర తీసి తనకి తన ఇంటి భోజనాన్ని రోజు కల్పిస్తూ కరుణా సమయంలో కూడా భోజనం తనే కల్పించడం సాటి వారికి సేవ చేయడంలో ఇలాంటి వారి గురించి ఎంత తక్కువ మాట్లాడినా తక్కువేనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. తనకి అవసరమైనప్పుడు తోటి ఉపాధ్యాయు లను ఆ అబ్బాయి గురించి వారికి వివరిస్తూ వారి ద్వారా అంతో ఇంతో ఆర్థిక సహాయాన్ని పొంది ఆ అబ్బాయికి ఇవ్వడం ముస్లిం కులములో జిలాని అనే అతను ప్రసాద్ సార్ జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేసి చిన్న చిన్న విరాళాలు సేకరించి ఆ అకౌంట్లో వేసి ఆ అబ్బాయికి అవసరమైనప్పుడు ఆ అబ్బాయికి సహాయం చేస్తూ తను ఎంత చేసిన ఎక్కడా కూడా సహాయం చేయడం బయటికి చెప్పని మహోన్నత వ్యక్తి .నేడు ఆ అబ్బాయిని ప్రత్యేకంగా గుర్తించి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 5000 రూపాయలు ఆ అబ్బాయికి ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప విషయమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. నేడు సాదక్ వల్లి పాలిటెక్నిక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నా డు రిటైర్డ్ టీచర్ రంగారెడ్డి ప్రతి నెల ఆ అబ్బాయి ఖర్చుల నిమిత్తం 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఈ నెలకు సంబంధించిన 500 రూపాయలను అక్కడకక్కడే ఇవ్వడం జరిగింది స్వచ్ఛంద సేవా సంస్థ తరపున గాడి ఇంతి యాజ్ కొద్ది వరకు సహాయం చేశాడని ఆ అబ్బాయికి అన్ని విధాల ఆదుకోవడానికి తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలియజేశారని ప్రసాద్ తెలియజేయడం జరిగింది ఆ అబ్బాయికి చర్మవ్యాధి ఉండడంతో కచ్చితంగా నెలకు చికిత్స కోసం డబ్బులు అవసరం ఆ డబ్బులను కూడా తోటి ఉపాధ్యాయుల ద్వారానే దాదాపు ఆరు సంవత్సరాల నుండి సహాయం చేస్తున్నారు ఇటువంటి నిరుపేద కుటుంబంలో పుట్టిన వారికి సహాయం చేసినప్పుడే నిజమైన సేవ అవుతుందని ఎందరో మానవతామూర్తులకు సహాయం చేయడానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలబడిన చిట్వేలు యువత ఇలాంటి వారినిఆదుకుంటారనిఆదుకోవాలనిప్రజలు ఆశిస్తున్నారు

# 15 మద్యం బాటిళ్లు పట్టివేత



**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం దిగువపేటకు చెందిన కే. రాజన్న వద్ద శనివారం 15 అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉండడంతో అతన్ని అరెస్ట్ చేసి మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. ఒక వ్యక్తి 3 మద్యం బాటిళ్లు మాత్రమే తీసుకెళ్లాలని అంతకు మించి మద్యం బాటిళ్లు కలిగి ఉండడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ మేరకు 15 మద్యం బాటిళ్లు కలిగి ఉన్న రాజన్న పై కేసు నమోదు చేశామనిఎస్సైతెలిపారు.ఏఎస్ఐబాబయ్య, హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్ రెడ్డి, కానిస్టేబుల్ రామకుమార్ పాల్గొన్నారు.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి

# సంక్షేమం, అభివృద్ధి అందించిన వారిని తిరిగి గెలిపించాలి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి అందించిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాల్సిన అవసరం ప్రజలపై వుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.శనివారంమున్సిపల్ పరిధిలోని 10,11,12,13,20 వార్డులు దొరసాని పల్లె గ్రామపంచాయతీలో మెప్మా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు నాలుగు విడతలుగా డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేశారని తెలిపారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మొత్తం 160 కోట్లు అసలు 40 కోట్ల వడ్డీ చెల్లించిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. 2014 -19 కాలంలో డ్వాక్రా రుణాలు 11600 కోట్లు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన వైనాన్ని గుర్తు చేశారు. అలాగే అనేక సంక్షేమ పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాలలో నగదు జమ చేశారని వివరించారు. ఈ సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి 5 పథకాలను వివరించారు విప్లవాత్మక మార్పులు నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. పింఛన్లు మూడు వేల వరకు పెంచిన సంగతిని గుర్తు చేశారు. 24 వేల ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు 25 లక్షలతో ఆరోగ్యశ్రీ కార్డు ను మెరుగుపరిచామన్నారు అన్ని సంక్షేమ పథకాలతో మేలు చేసిన ప్రభుత్వాన్ని తిరిగిగెలిపించుకోవాలనిచంద్రబాబు చెప్పే మోసపూరితమైన వాగ్దానాలను నమ్మి మోసపోకండి అని ప్రజలకువిజ్ఞప్తిచేశారు భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మండలఅధ్యక్షులుసానబోయిన శేఖర్ యాదవ్ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు కోనేటి సునంద కౌన్సిలర్లు నూక నాగేంద్రారెడ్డి కమల్ భాష దొరసాని పల్లె చౌటపల్లి సర్పంచులు అరవ ఈశ్వరమ్మ మునివర మార్తల చంద్రబాబు రెడ్డి వైసీపీ మండల కన్వీనర్మార్తలఓబులరెడ్డి ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి ఎంపీటీసీ మేరీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గిరిధర రెడ్డికి సన్మానం

**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్ప సముద్రం ఎంపీడీవో గిరిధర రెడ్డికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధులు పట్ల ప్రతిభ చూపిన ఎంపీడీవో గిరిధర రెడ్డికి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. శనివారం ఎంపీడీవోకార్యాలయంలోఎంపీడీవోగిరిధర్‌రెడ్డికిఅధికారులు, ప్రజాప్రతినిధులు,ఎంపీడీవోకార్యాలయసిబ్బంది, శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంపీపీ మహమ్మద్, జడ్పిటిసి ఉంగరాల శివన్న, వైయస్సార్సీపి మండల కన్వీనర్ గణపతి రెడ్డి, మండల కార్యదర్శి కుంచె శ్రీనివాసులు, ఎంపీటీసీ కార్యం చంద్రశేఖర్, అధికారులు, సర్పంచులు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.



# పీలేరుకు భారీగా తరలి వెళ్ళిన టీడీపీ శ్రేణులు, ట్రాపిక్‌కి అంతారాయం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పీలేరులో ఈరోజు జరిగిన తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా చంద్రబాబు సభకురాజంపేటకుచెందినటిడిపిజనసేన నేతల ఆధ్వర్యం లో అటుటిడిపి ఇటు జనసేన శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు తెలుగుదేశం పార్టీ నియోజ వర్గ నాయకులు గంటా నరహరి, జనసేన రాజంపేట నియోజక వర్గ నాయకులు మలిశెట్టి వెంకటరమణ, అతికారి దినేష్ ఎం. వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో భారీగా వాహనాల్లో బస్సుల్లో టిడిపి జనసేన శ్రేణులు తరలి వెళ్లారు. రాజం పేటకు చెందిన నేతలు ఎవరికి తోచిన రీతిలో వారు శక్తిని ఒక్కొక్కరు బట్టి 50 నుంచి 300 వాహనాలను ఏర్పాటుచేసి వారికి భోజన వసతి కల్పించారు. దీంతో నియోజకవర్గంలోని రాజంపేట నందలూరు ఒంటిమిట్ట సిద్ధవటం,వీరబల్లి,నుండువల్లి,రైల్వే కోడూరు, పెనగలూరు చిద్వేలి వుల్లంపేట ఓబులవారివల్లె మండలాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి జనసేన శ్రేణులు పీలేరు సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్6 పథకాలలో ప్రధానమైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు టీడీపీ అధినేత చంద్రబాబు పెద్ద పీట వేశారని అన్నారు.ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిం డర్లు,18ఏళ్లునిండినమహిళలకు నెలకు రూ.1500 లు అందిస్తారనిచెప్పారు.నిరుద్యోగులకుఉపాధి, నిరుద్యో గభృతిరూ.3వేలుఅందిస్తారనిచెప్పారు. బడికి వెళ్లే పిల్లలకు ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మంది సంవత్సరానికి రూ.15వేలు అందిస్తారని చెప్పారు. అభివృద్ధి సంక్షేమం కోసం టీడీపీని గెలిపించి, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. దీంతో రాజంపేటలో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకుట్రాఫిక్ కలిగింది. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ మద్దయ్య ఆచారి వారి సిబ్బందితో ట్రాఫిక్ ను నియంత్రించారు.



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో శనివారం సాయంత్రం వైసీపీ కార్యాలయం నందు మంగంపేట మిల్లర్ల యజమానుల సమస్యల గురించి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు చర్చించారు.మిల్లర్లు యజమానులకు తొందరలో సమస్యలును పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, చిత్తూరు జిల్లా జేసియస్ కో ఆర్డినేటర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, పోతల లక్ష్మీనారాయణ, నారాయణ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, రాఘవ రెడ్డి, సిద్దా రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత,సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం

– కాంగ్రెస్ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతదేశ సమగ్రత,సార్వభౌమత్వాన్ని కాపాడుకుందామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్యారాజశేఖర్ నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురిష్కరించుకుని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుండి భారతావనికి విముక్తి కల్పించే క్రమంలో ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధులు ప్రాణాలర్పించారన్నారు.వారి త్యాగాలు వృధా కానివ్వకుండా దేశ సంరక్షణ, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇకపోతే దేశ స్వాతంత్ర పోరాటంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ పాత్ర అమోఘమైందని కితాబునిచ్చారు.స్వాతంత్ర ఫలాలను దేశ ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.భారత రాజ్యాంగం ప్రజల అందరికీ సమానమైన హక్కులు కల్పించిందన్నారు.ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందాలంటే త్వరలో జరగబోవు దేశ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని,రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలన్నారు.

# విషం తాగిన యువతి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రియుడు గుర్తుకొస్తున్నాడని పెళ్లయి న 5 నెలలకే ఓ యువతి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తీవ్ర కలకలం రేపిన ఘటనపై రామ సముద్రం పోలీసుల కథనం.. చెంబకూరు పంచాయతీ, కొత్త ఇండ్లకు భూలక్ష్మి(19)ని, అదే ఊరికి చెందిన తన మేనమామ వెంకటేష్ కు ఇచ్చి ఐదు నెలల క్రితం పెద్దలు పెళ్లి చేశారు. అయితే అప్పటికే భూలక్ష్మి అదే ఊరిలో వుండే మరో వ్యక్తిని ప్రేమించగా అతనితో భూలక్ష్మికి పెళ్లి జరగలేదు. భూలక్ష్మికి ప్రియుడు గుర్తుకొస్తున్నాడని శనివారం ఇంట్లో ఉన్న విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు బాధితురాలని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. సమాచారం అందుకున్న రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# ఆటో కార్మికులకు నష్టం కలిగించే పథకాలను అమలు చేయవద్దు

– ఓట్ల రాజకీయాలు చేయాలని చూస్తే కార్మిక తిరుగుబాటు తప్పదు– ఆటో కార్మికుల మహాగర్జన సభలో ఆటో జేఏసీ నేతల హెచ్చరిక




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** స్త్రీలకు ఉచిత బస్సు పథకం నుంచి ఆటో కార్మికుల కుటుంబాలను కాపాడాలని ఆటో కార్మికుల ఆటో జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక పుంగనూరు రోడ్డు మిషన్ కాంపౌండ్ నందు ఆటో కార్మికుల మహా గర్జన సభ జరిగింది.ఈ సభకు ఆటో జేఏసీ అధ్యక్షులు శ్రీరాములు అధ్యక్షత వహించగా బహుజన సేన అధ్యక్షులు శ్రీచందు,వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు, నూరుల్లాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి శ్రీచందు మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో ప్రభుత్వం తలపెట్టిన ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం వలన ఆటో కార్మిక కుటుంబాలకు జరిగే నష్టాలు నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ ఆలోచనను ఉపసంహా రించుకునే వరకు ఆందోళన కార్యక్రమాలను విరమించబోమని ప్రకటించారు.ప్రజలకు ఏనాటి నుంచో ఆటో కార్మికులతో మంచి సంబంధాలు కొనసాగుతున్నాయని,108 అంబులెన్సులు అందుబాటులోకి రాక మునుపు నుంచి ప్రజలకు మానవత్వంతో సేవలందిస్తున్న వ్యవస్థ ఏదైనా ఉందంటే అది ఆటో కార్మికులేనని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక ఆటో కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా ఆర్థికంగా చితికి పోయి పలువురు ఆత్మహత్యలు చేయనుకోన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులను కూడా ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకుని ఆటో కార్మిక కుటుంబాలకు బాసటగా నిలవాలని కోరారు.పులి శ్రీనివాసులు మాట్లాడుతూ అనేకమంది ఉపాధి లేక ఆటోలను నమ్ముకుని జీవనం సాగిస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టే విధంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేస్తే ఆ రంగాన్ని నమ్ముకొన్న అనేక కుటుంబాలు ఉపాధికి దూరమై వీధిన పడతాయన్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లో నూ ఆటో కార్మికులకు రోడ్డున పడేసే పథకం వద్దన్నారు.ప్రభుత్వం నిత్యవసర సరుకులు ధరలను తగ్గించి ఆదుకుంటే అందరికీ మేలు జరుగుతుందని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు కొండుపల్లి ఆనంద్,ఆటో జేఏసీ ఉపాధ్యక్షులు గంగులప్ప,కార్యదర్శి రెడ్డి బాషా,కోశాధికారి రోషన్ బాబు,జాయింట్ సెక్రటరీ రెడ్డెప్ప,టౌన్ సెక్రటరీ నాగరాజు,ప్రజా గాయకుడు ఖాదర్ బాషా,పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# వైకాపా విస్తృతస్థాయి సమావేశం దిగ్విజయం

– వైఎస్ఆర్సిపి నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ ఆహ్మద్ హర్షం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మదనపల్లెవైఎస్ఆర్సిపి నియోజక వర్గ సమన్వయకర్త నిస్సార్ ఆహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.శనివారం స్థానిక సొసైటీ కాలనీలో వైఎస్ ఆర్సిపి పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజక వర్గం నలుమూలల నుంచి సమావేశానికి హాజరైన కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.తనకు మదనపల్లి ఇన్చార్జిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి,జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డికి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డికి,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డికి, మూడు మండలాలకు చెందిన స్థానికసంస్థలప్రజాప్రతినిధులకు పార్టీ నాయకులకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు.రానున్న రోజుల్లో జరిగే కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో విజయవంతంగా నిర్వహించు కోవడంతోపాటు త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు పార్టీనిసిద్ధంచేయడానికి ముందుకు సాగుదామన్నారు.మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ లు దేశాయ్ తిప్పారెడ్డి,నరేష్ కుమార్ రెడ్డిల సయుక్త ఆధ్వర్యంలో తిరిగి నియోజకవర్గంలో వైయస్సార్ సీపీని గెలిపించుకుని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని మరోసారిముఖ్యమంత్రి చేసుకుందామన్నారు.తాను నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.

## మిట్స్ కళాశాలలో సక్సెస్ మైండ్ సెట్ పై సెమినారు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) వారు సక్సెస్ మైండ్ సెట్ పై సెమినారును విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిసోర్సుపర్సన్ గా బెంగుళూరుకు చెందిన రావూరి టెక్ ప్రైవేట్ లిమిటెడ్,సి.ఈ.ఓ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ విజయవంతమైన వ్యక్తులు జీవితంలో విజయం సాధించడానికి తగినంత అవకాశాలు ఉన్నాయని ఎల్లప్పుడూ నమ్ముతారు.విద్యార్థులు సమృద్ధి మనస్తత్వాన్ని అలవాటు చేసుకుంటే,సరిపోని వాటి గురించి మీరు చింతించాల్సినఅవసరంఉండద న్నారు. ప్రతికూలపరిస్థితులలో మనుగడ అభివృద్ధి చెందడం మధ్య వ్యత్యాసం తరచుగా మీ మనస్తత్వానికి వస్తుంది.ప్రతి ఒక్కరు జీవితంలో సవాళ్లు మరియు ఎదురుదెబ్బలను ఎలా ఎందురుకోవాలో తెలుసుకోవాలని,సమస్య వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలని, చెడు ఆలో చనలు చేయకుండా మనకు విజయానికి చేరు కొనుటకు ఆలోచలను చేయాలన్నారు.విద్యార్థులు ఒత్తిళ్లకు లోనవకుండా,ఇష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన అన్నారు.మనం చదవే ఏ చదువైన మన భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందని,ఇది మంచిది,ఇది చెడ్డది అని ఏది ఉండదని,మనం చదివే చదువు మన భవిష్యత్తుకు ఉపయోగపడేలా మనమే అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి




## ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సిబ్బందికి సూచించారు. శనివారం రాయచోటి మండల పరిధిలోని గొర్లముదివీడు గ్రామ సచివాలయాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు. ఎంత మంది రక్తహీనతతో బాధపడు తున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఏఎన్ఎం కు సూచించారు. బాలింతలు, గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి స్కూల్ లలో చదివే చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, రైతుభరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న మెగా లేఅవుట్ ఇంటి నిర్మాణ పనులు పరిశీలన

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందులమునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో బాగంగా మునిసిపాలిటీ పరిదిలోగల జగనన్న మెగా లే అవుట్ నందు జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి ఉపయోగిస్తున్న సిమెంట్,ఇనుము నాణ్యతను తనిఖీ చేస్తూ. ఇంటి నిర్మాణ పనులకు క్యూరింగ్ విషయం లో ప్రత్యేక దృష్టి పెట్టాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# మలబార్ గోల్డ్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్స్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం అంజాద్ భాష..




**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజ్ లో 73 మంది మెరిట్ విద్యార్థినిలకు ఒక్కొకరికి 10 వేల రూపాయల చొప్పున మలబార్ గోల్డ్ అద్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ మహిళలకు చదువు అనేది ఎంతో అవసరం అన్నారు, విద్య అనేది ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ పొందాలన్నారు, ప్రతి పేద వాడు ఉన్నతమైన చదువులు చదవాలి మలబార్ గోల్డ్ ఒక సామాజిక బాధ్యతతో ముందుకు వెళుతున్నారు అన్నారు, మలబార్ గోల్డ్ విద్యను ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉంది తెలిపారు, మలబార్ గోల్డ్ యాజమాన్యం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని పేర్కొన్నారు, వైఎస్సార్సీపీ ప్రభుత్వం చదువుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తావుంది అన్నారు, పేద విద్యార్థులకు,ఉజ్వలమైన భవిష్యత్తులకు, ఉన్నతమైన చదువులకు ఈ స్కాలర్ షిప్స్ పనిచేస్తాయి అన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్జేడీ రవి కుమార్, కడప మలబార్ గోల్డ్ బ్రాంచ్ మేనేజర్ లిసన్ , మార్కెటింగ్ మేనేజర్ ఇసాక్, విద్యసాధన కాలేజీ చెర్మెన్ అక్బర్ ఖాన్, కార్పొరేటర్లు. పాల్గొన్నారు..



# టిడిపిలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలోకి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వలసలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి శివనాథరెడ్డి అన్నారు శనివారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దముడియం మండలం నెమ్మలదిన్నె గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పోరెడ్డి విగ్నేశ్వర రెడ్డి , యనమల శివారెడ్డి, గర్షలూరు గ్రామానికి చెందిన ఈదుల పక్కిరా రెడ్డిలను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎక్స్ ఎమ్మెల్సీ శివ నాథ్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి పరిపాలనలో విసిగిపోయి ప్రజలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికైనా అండగా ఉంటుందని ఆయన తెలిపారు అంతేకాకుండా పేద బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందనితెలిపారుఅనంతరం. పార్టీలో చేరిన వారు సైనికులులాగా పనిచేసి భూపేష్రెడ్డినిఎమ్మెల్యేగాగెలిపించాలనికోరారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, రామలింగారెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

# యానాది కాలనీ ఆక్రమణలపై సర్వే చేయండి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని యానాది కాలనీకి సంబంధించిన భూమిని పలువురు ఆక్రమించారని, భూ సర్వే చేయాలని మండల తహసిల్దార్ నాగేశ్వరరావుకు కాలనీ వాసులతో కలిసి సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ లు శనివారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం 20 ఏళ్ల క్రితం గ్రామంలోని 700 - 2 సర్వే నంబర్లో 2.50 ఎకరాల భూమిని యానాదులకు కేటాయించిందని పేర్కొన్నారు. కాలనీలో దాదాపు 50 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారని తెలిపారు. యానాదుల నివాసానికి కేటాయించిన భూమిని ఇరువైపులా ఉన్నభూమియజమానులుకొద్ది భాగాన్ని ఆక్రమించారని అన్నారు. ప్రభుత్వం యానాదులకు కేటాయించిన భూమిని సర్వే చేయించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దారును వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. 20 ఏళ్ల క్రితం 22 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేశారని, అనం తరం 2013లో 19 ఇల్లు మంజూరుఅయినప్పటికీబిల్లులు అందకపోవడంతో బేస్మట్టం స్థాయిలో నిలిచిపో యాయి అన్నారు. పిల్లలకు పెళ్లిళ్లు కావడంతో ఒకే ఇంట్లోనే 3,4 కుటుంబాల జీవిస్తున్నారని,వారికి కూడా పట్టాలు ఇప్పించి, ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. యానాది కాలనీ ఆక్రమణలపై తహసీల్దారును వివరణ కోరగా 4,5 రోజుల్లో మండలసర్వేయర్తోసర్వేచేయించి వారికి కేటాయించిన స్థలానికి బౌండరీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలోకాలనీవాసులు సుభద్ర, వెంకటలక్ష్మి, పెద్ద లక్ష్మమ్మ, గుర్రమ్మ, అల్లూరమ్మ, వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువకుల దాడిలో గాయపడ్డ వ్యాపారి మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ :** యువకుల దాడిలో గాయపడ్డ వ్యాపారి శనివారం తిరుపతి రుయా ఆస్పత్రిలో మృతి చెందాడు. ఇందుకు సంబంధించి మదనపల్లి తాలూకా సిఐఎం శేఖర్ ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్త ఇండ్లు పంచాయతీ, మున్సిపల్ పార్కు సమీపంలోని భవాని నగర్ లో కాపురం ఉంటున్న సయ్యద్ చాంద్ బాష (68) చిల్లర దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన షబ్బీర్, షాజహాన్ మరి కొందరు గత బుధవారం రాత్రి దుకాణంలో సరుకులు కొనుగోలు చేసి చిల్లర కోసం దుకాణ యజమానితో గొడవ పడ్డారు. ఈ గొడవ ఇరు వర్గాల మధ్య తర స్థాయికి చేరడంతో యువకులు దుకాణ యజమానిపై విచక్షణారహితంగా దాడిచేసి హత్యయత్నంకు పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన బాధితుని కుటుంబీకులు చికిత్స కోసం వెంటనే మదనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ ఘటనలో దాడి కేసును హత్య కేసుగా మార్చి, షబ్బీర్ షాదిహాన్ లపై హత్య కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. త్వరలోనే ఇద్దరిని అరెస్టు చేస్తామని చెప్పారు.

# పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహణ

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** ఎస్.ఎఫ్.ఐ - యు.టి.ఎఫ్ అధ్వర్యంలో ఫిబ్రవరి 6 తేదీన నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాసం టాలెంట్ టెస్టు పోస్టర్స్ లను విద్యార్థి ,యువజన సంఘాల బాధ్యుడు వినయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నవీన్ స్థానిక ఎస్పీ జూనియర్ కళాశాలలో ప్రజ్ఞ వికాసం టాలెంట్ టెస్టు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రముఖ విద్యావేత్త ఎమ్మెల్సీ కే.ఎస్. లక్ష్మణ్ రావు పర్యవేక్షణలో ప్రజ్ఞా వికాసం పేరుతో పబ్లిక్ పరీక్షలు కంటే ముందుగా 10 వ తరగతి విద్యార్థులు అందరికీ పరీక్ష కేంద్రంలోగాని ప్రశ్న పత్రం చూసినప్పుడు గానీ వారిలో కొంత భయం కనిపిస్తుంది. అలాభయపడకుండా విద్యార్థులకు విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐవిద్యార్థుల కోసం కేవలం విద్య పోరాటాలే కాకుండా విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం మరియు విద్యార్థులకు చదువులో,పోటీపరీక్షలో సులభతరంగా ఉండేందుకు ఇలాంటి ప్రజ్ఞా వికాసం పేరుతో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో అన్ని సబ్జెక్టులు ప్రకారం 100మార్కులకుఉంటాయని తెలిపారు. ఇందులో తెలుగు- 10 హిందీ- 10మ్యాథ్స్, సైన్స్ , ఇంగ్లీష్ , సోషల్ , సబ్జెక్టులకు- 20 అన్ని సబ్జెక్టులకు ప్రశ్నలు ఉంటాయి. పరీక్షా నివారణ ఎస్ఎఫ్ఐ-యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహిస్తు న్నారు. కావున జమ్మలమడుగు పట్టణంలోని ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు స్కూల్ నుంచి ప్రతి ఒక్క విద్యార్థిని ఇందులో పాల్గొనాలని కోరారు. ఈ పోటీ పరీక్షకు20ఎన్రోల్మెంట్చేసుకోవాలని తెలియజేశారు. అత్యధికంగా మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేయబడును. పరీక్షా సమయం మధ్యాహ్నం 2 నుంచి 4 గం"వరకు పరీక్ష కేంద్రము ముందు రోజు ప్రకటిస్తాము. ఈ ప్రజ్ఞావికాసంపరీక్షనుస్కూల్ స్థాయి వరకు మాత్రమే నిర్వహించడం జరుగుతుంది ఎస్ఎఫ్ఐ నాయకులుమహమ్మద్ ,హమీద్,హరిబాబు పాల్గొన్నారు


టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహణపై పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
ఆదివారం
28 జనవరి 2024

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యాలయం ప్రారంభం

### శాంతియుత ర్యాలీ నిర్వహించిన ఐదు మండలాల దళితులు,దళిత నాయకులు





**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులో నియోజ కవర్గస్థాయిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నియోజ కవర్గకార్యాలయంప్రారంభము సందర్భముగా కడప రోడ్డులోని ఆర్టీసీ బాస్ స్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం పూలమాల వేసి నివాళులర్పించి శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ 5 మండల దళితులు దళితనాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొనడం జరిగింది. ప్రారం భోత్స వానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఉపదికల్పన అధికారి సురేషకుమార్ పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభిం చారు.ఏ కార్యక్రమంలో కమిటిసభ్యులు విజయ్ కుమార్,శిరివెళ్ల జపన్య, పసల సుధాకర్, బండి పుల్లయ్య,దవనం శ్రీనయ్య, జేస్తాదిరవికుమార్, సిరివెళ్ల ప్రసాద్,తంగెళ్ల లాజర్ చెంద్రారాయుడు, నాగు లరపు చిన్నయ్య ,నర్రా వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, దేవదాసు,పసల శ్యామ్,మూరతోటి ఆలివర్ సతీష్ ,జేస్తది ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాయలసీమలో అన్ని వనరులు ఉన్న రాయలసీమ అభివృద్ధి చెందడంలో వెనకబడి ఉంది

### కడప జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :**
నంద్యాలలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నిజ దర్శిని కార్యక్రమంలో కడప జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మైదుకూరువాసి ఏవి.రమణఈ సందర్భంగా ఏవి రమణ మాట్లాడుతూ రాయలసీమలో అన్ని వనరులు ఉన్న రాయలసీమ అభివృద్ధి చెందడంలో వెనకబడి ఉందని, అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని మాదిరిగా రాయలసీమలో అన్ని వనరులు ఉన్న అభివృద్ధిలో వెనకబడి ఉందని మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర విడిపోయిన తర్వాత తొలుత కర్నూలుకు రాజధాని రావడం జరిగిందని, అటు తరువాత తెలంగాణను ఆంధ్రాలో కలుపుకున్న తర్వాత రాజధాని హైదరాబాద్కు పోయి నిధులు అన్ని కూడా హైదరాబాదు ఖర్చు చేయడం జరిగిందని, ఇప్పుడు తెలంగాణ నుంచి ఆంధ్ర విడిపోయిన తర్వాత మళ్లీ అమరావతి పేరుతో నిధులను అమరావతిలో ఖర్చు పెట్టేందుకు ఒక నాయకుడు ప్రయత్నం చేస్తే మరొక నాయకుడు మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నంలో ఖర్చు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని కృష్ణా నదికి సంబంధించిన కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం నీరుపారే ప్రాంతంలో కాకుండా 400 కిలోమీటర్ల దూరంలో ఉండే విశాఖపట్నం కు తరలించేందుకు ప్రయత్నం చేస్తా ఉండడం చూస్తే రాష్ట్రాన్ని ఇప్పటివరకు పాలించిన వారు ,ఇప్పుడు పాలిస్తున్న వారు ,భవిష్యత్తులో పాలించ పోయేవారు కూడా రాయలసీమ వాసులైన వారి రాజకీయ అవసరాల కోసం మరింత స్థాయిలో రాయలసీమను వెనుకబాటు చేసేందుకు వెనకడుగు వేయడం లేదని ఇప్పటికైనా రాయలసీమ ప్రాంత ప్రజలు, రైతులు విద్యార్థులు, యువకులు మేలుకొని రాయలసీమ అభివృద్ధి కోసం జరుగుతున్న ,జరగబోయే ఉద్యమాలలో భాగస్వాములై రాయలసీమ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా నుండి రమణా తో పాటు ఆర్టీపిపి కార్మిక నేత సుబ్బిరెడ్డి, లా విద్యార్థి నాయకుడు గంజికుంట నాగరాజు, మాజీ విఆర్ఓ పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మైదుకూరు మినీ లారీ,వర్కర్స్ అసోషన్ వారు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెదేపా లో భారీ చేరిక



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు కు చెందిన మినీ లారీ వర్కర్స్ అశోషన్ వారు భారీగా మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ లారీ ఓనర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారని డీజల్,పెట్రోల్,టాక్స్ ,ఇన్సూరెన్స్, స్పేర్ పార్ట్ లు ఈ వైకాపా ప్రభుత్వం విపరీతంగా పెంచి లారీ ఓనర్స్ ను ఆర్థికంగా దెబ్బ తీయించిం దని తెలియచేశారు.స్వచ్ఛందంగా పార్టీ లో చేరిన వారికి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటికి తగిన న్యాయం చేస్తానని తెలియ చేశారు.ఈ కార్యక్ర మంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే యన్ వరద రాజుల రెడ్డి,సీనియర్ నాయకులు మూర్తి వీరితో పాటు దాసరి బాబు, జనసేన మల్హోత్రా, దనపాల జగన్, ఏపి రవీంద్ర, బీయన్ శ్రీనివాసులు,బిపి సుధ, బియన్ శ్రీనివాసులు(మాజీ మార్కెట్ చైర్మన్),కటారి క్రిష్ణ,పాల మాబు,కూసెట్టి పరంధా మయ్య,గంగుల వేంకటపతి, క్రిష్ణమూర్తి,అంకాలు గారి రామయ్య,గుండంరాజు సుబ్బయ్య ,రవి, అన్నవరం సుధాకర్ రెడ్డి, బోరెడ్డీ వెంకట రమణారెడ్డి,భీమయ్య, కుర్రా రాధ,మారుతి, సుబ్బారెడ్డి,ఖాదర్ భాషా, రామ కృష్ణారెడ్డి,మునేయ్య తదితర తెదేపా నేతలు భారీగా పాల్గొన్నారు.

# చెట్టుపై నుంచి పడి వృద్ధ రైతు మృతి : కొండమీద మేకల వారి పల్లిలో అలుముకున్న విషాదం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**చింతకాయలను కోయడానికి చెట్టు ఎక్కిన వృద్ధ రైతు ప్రమాదవ శాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈవిషాదఘటనపై తంబళ్లపల్లి పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కొండమీద మేకలవారి పల్లికి చెందిన వృద్ధ రైతు ఎం. రెడ్డెప్ప రెడ్డి (82) తన వ్యవసాయ పొలంలో ఉన్న చింత చెట్టు ఎక్కి శనివారం కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు గమనించి వెంటనే బాధితులని చికిత్స కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించినప్పటికీ ఆరోగ్యం కుదుటపడక కన్నుమూశాడు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. రెడ్డప్ప రెడ్డి మరణ వార్త తెలియగానే కొండమీద మేకల వారి పల్లి లో విషాద ఛాయలు అలుము కున్నాయి.

# నేడు శివ బోళానాధుని సత్సంగ కార్యక్రమాలు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నేడు స్థానిక రామేశ్వరం రోడ్డు లోని తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో మహా మిలన మేళ శివ బోళానాధుని సత్సంగం నిర్వహిస్తున్నామని ప్రచారక్‌తిరుపతయ్య, ప్రోగ్రా మ్ కో ఆర్డినేటర్ అన్నారు వెంకట సుబ్బయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహి ంచిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఛత్తీస్ ఘడ్ వారి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఓం మండలి వ్యవస్థాపకులు భగవత్ స్వరూపిని పూజ్య దేవకీ మాతాశ్రీ ఆధ్వర్యంలో సర్వేశ్వరుని దివ్య అవతరణ, సందేశం, ఆశీస్సులు, సామూహిక ఓంకార ధ్యానం, లింగాభిషేకం, భక్తి జ్ఞాన ప్రసంగాలు, వందేమాతర గేయాలాపన, భోజన స్వీకరణ, అనంతరం శోభా యాత్ర నిర్వహిస్తున్నామని వివరించారు.

# మార్కెట్ యాడ్ సెక్రెటరీ పాలకొలను బాల వెంకట రెడ్డి హఠాన్ మరణం



**కలసపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని సిద్ధమూర్తిపల్లి గ్రామానికి చెందిన పాలకొలను బాల వెంకటరెడ్డి కడప మార్కెట్ యార్డ్ సెక్రటరీగా పని చేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున తన స్వగ్రామం సిద్ధమూర్తి పల్లెలో పాలకొలను బాల వెంకటరెడ్డి హఠాన్ మరణం చెందాడని వారి బంధువులు తెలిపారు. విషయం తెలియడంతో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, కలసపాడు మండల వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అంకన గురివిరెడ్డి , మండల నాయకులు సుధా రామకృష్ణారెడ్డి, నారాయణ సుదర్శనం మండల ఇన్చార్జి చిత్త రాజశేఖర్ రెడ్డి కొత్తకోట సింగిల్ విండో ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తమ రెడ్డి,మాజీజడ్పీటీసీ సగిలి సుదర్శన్ పలువురు వైసిపి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పరామర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.

# ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా మానసిక వికలాంగులకు వితరణ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మేధావి అంటే ఒక శాతం ప్రేరణ, తొంభై శాతం పరిశ్రమ అనే నానుడికి నిలువెత్తు నిదర్శనమైన మహా శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ బల్బ్ ను ఆవిష్కరించిన సందర్బంగా ఎలక్ట్రీషియన్స్ డే గా ప్రపంచమంతా జరుపుకుంటున్నా, ప్రభుత్వాలు మాత్రం గుర్తించనందుకు ఒకింత బాధగా వున్నా మనం మాత్రం ఈ సందర్భాన్ని పురష్కరించుకుని మన ప్రొద్దుటూరు శివార్లలో వున్న వికాస్ విహార్ మానసిక వికలాంగుల శరణాలయంలోని బాలబాలికలకు పుస్తకాలు, పెన్సిల్స్, పెన్స్, స్కేల్స్, ఎరేజర్స్, షార్పనర్స్, బిస్కెట్స్, అరటిపండ్లు, మిఠాయిలు పంచి పెట్టి వారిలో మానసిక వికాసం పెంపొందేందుకు ధైర్యం నింపిన ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రైవేట్ విద్యుత్ కార్మికసంఘం మాజీ ప్రధానకార్యదర్శి బివెక్కలూరు ఆంజనేయులు,గోమేధికమ్‌సుదర్శన్,కందుకూరి బాలదస్తగిరి, మాలెపాటి లక్ష్మీనారాయణ,నాయనపల్లెవెంకటసుబ్బయ్య, ఓసూరు కోదండరాముడు, మజ్జారి శంకర నారాయణ, బారెడ్డి శివ, మొగిలి శివబి లతో పాటు పలువురు ప్రైవేట్ విద్యుత్ కార్మికసంఘ నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
28 జనవరి 2024

# డ్వాక్రా అక్క చెల్లెమ్మల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**అట్లూరు , మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్రంలో ఉండే అక్క చెల్లెమ్మల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు శనివారం మండలంలోని స్థానిక స్త్రీ శక్తి భవన్ ఆవరణంలో వైయస్సార్ ఆసరా సంబరాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ సలహాదారు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగనన్న ప్రజాసంకల్ప యాత్రలో డ్వాక్రా మహిళలకు తీసుకున్న రుణాలను నాలుగు విడతలుగా పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని ఆమేరకు ఇప్పటిదాకా 3 విడతలు ఖాతాల్లో జమ చేశారన్నారు ప్రస్తుతం నాలుగో విడత జమ చేస్తున్నట్లు తెలిపారు 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలకు తీసుకున్న రుణాలు పూర్తిగా మాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే కంటి తుడుపు చర్యలు చేపట్టడం తప్ప రుణాలను మాఫీ చేయలేదని అన్నారు అహర్నిశలు రాష్ట్ర అభివృదద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మళ్లీ మోసం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాల్లోకి వస్తారని వారు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని తెలియజేశారు అట్లూరు మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఎలక్షన్ ముందు చెప్పిన మేనిఫెస్టోని 99% పూర్తిచేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు ప్రజలను మా ప్రభుత్వ హయాంలో ప్రజలకు లబ్ధి చేకూరి ఉంటేనే మాకు ఓటు వేయండి అని చెప్పే ముఖ్యమంత్రి దేశ చరిత్రలో ఒక్క జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు మండలంలోని 400 డ్వాక్రా గ్రూపు సంఘాలకు సంబంధించి 2 కోట్ల 65 లక్షల మెగా చెక్కును ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మరియు మండల లీడర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అట్లూరు మండలాధ్యక్షురాలు పొత్తపి. రమాదేవి, మరియు మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య వారి వర్గం గైర్హాజరయ్యారు ఆసరా పథకం మీటింగ్ కు గైర్హాజరడం చూస్తుంటే అట్లూరు మండలంలో వైఎస్ఆర్సిపి లో లుకలుకలు బయటపడ్డాయని స్థానిక గ్రూప్ సభ్యులు గుసగుసలాడుతూ కనిపించారు. ఈ కార్యక్రమానికి అట్లూరు మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి ,అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, పశు సంవర్ధక శాఖ జిల్లా చైర్మన్ మాధవరెడ్డి ,ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి ,ఏపిఎం సురేష్ బాబు , ఎంపీడీవో సుజాతమ్మ ,మాజీ జడ్పిటిసి రామకృష్ణారెడ్డి సచివాలయ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి ,సర్పంచులు ఎల్లమ్మ ,గంగమ్మ ,రమణయ్య, ఆర్ వి సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీ నర్సారెడ్డి, నరసింహారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మిరెడ్డి ,ఓబుల్ రెడ్డి డీలర్ కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రా అభివృద్ధి

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో అట్లూరు టిడిపి నాయకులు

**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలం లోని పలు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం గత నాలుగురోజుల నుండి అట్లూరు మండలంలో నిర్వహించారు మండలంలోని లోని ఆకుతోటపల్లి ,చింత వాండ్లపల్లి మన్నె వారి పల్లె పార్వతీపురం, వలస పాలెం,రెడ్డిపల్లె ,తంబళ్లగుంది మాడపూరు బీసీ కాలనీ ,ఎస్సీ కాలనీ మరియు చిన్న రాజు పల్లె, వేమలూరు గ్రామాలలో పర్యటించి బాబుషూరుటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాలను ప్రజలకు పంచి మేనిఫెస్టోలో గురించి వివరించడం జరిగింది క్రమంలో భాగంగా గ్రామంలో పలు గ్రామాల్లోని ప్రజలు సమస్యలు తీర్చమని ఆవేదన చెందారు అందులో భాగంగా ఆకు తోటపల్లె చింత వాండ్లపల్లిలో ప్రధానంగా ముంపు గ్రామాలకు పరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తూ ప్రజలు వరద నీటిలో విషపురుగులతో నివాసం చేయలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నా కూడా ఎమ్మెల్యే గాని ఎమ్మెల్సీ గాని ఏమాత్రం మా సమస్యలు పరిష్కరించకుండా వినకుండా మాగోడు వాళ్లకు పట్టడం లేదని తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు మన్నె వారి పల్లె పంచాయతీలో ప్రజలు తీవ్రమైన విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సబ్ స్టేషన్ ప్రాబ్లం కూడా మా దృష్టికి తీసుకురావడం జరిగింది కరెంట్ బిల్లులు మాత్రం పెరిగాయని పెరిగిపోయింది కనీసం నాలుగు గంటలు కూడా నాణ్యమైన విద్యుత్ దొరకడం లేదని వాపోయారు, అలాగే ప్రభుత్వానికి ఎమ్మెల్యేకి గడపగడప కార్యక్రమంలో సిసి రోడ్ల గురించి తాగునీటి సమస్యల గురించి వీధి దీపాల గురించి చెప్పినా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. కమలకూరు పంచాయతీ వలస పాలెం లో అక్కడికి దారి రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం గానీ ఎమ్మెల్యే గాని పట్టించుకోలేదని తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నా కూడా ఆ ఉన్న బస్సు సౌకర్యాన్ని కూడా ఈ ప్రభుత్వం తొలగించిందని తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు



వేమలూరు పంచాయతీలో డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు మా దృష్టికి తీసుకురావడం జరిగింది, గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వము ఎన్నిసార్లు విన్నవించినా సమస్య తీర్చలేదని ప్రజలు వాపోయారు.రెడ్డిపల్లి పంచాయతీలో గత ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా విద్యుత్ రిపేరు చేసిన పాపాన్ని పోలేదని వాపోయారు రోడ్లకు ఒకసారి కూడా మరమ్మతులు చేయలేదని వ్యక్తం చేశారు. మాడుపూరు పంచాయతీ చిన్న రాజు పల్లె మాడపురు ఎస్సీ కాలనీ బీసీ కాలనీ వాసులు ఫ్లోరైడ్ నీటి తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు నేటి పైప్లైన్ ఏర్పాటు చేయమని వారు వ్యక్తపరిచారు గ్రామంలోని పలు సమస్యలను విన్న అట్లూరు మండల నాయకులు 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది శనివారం అట్లూరు మండల పార్టీ కార్యాలయంలో ఎస్ వెంకటాపురం అక్కిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నారా ఎల్లయ్య ఎర్రబెల్లి గంగులయ్య మల్లెం కొండయ్య ఆధ్వర్యంలో టిడిపి అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి కడప పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పాలకొండ సుధా మాజీ అధ్యక్షుడు మండల పరిశీలకులు శివయ్య స్వామి,అమర్నాథరెడ్డి, రామచంద్రారెడ్డి ,బద్వేల్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు రిషికేశవ మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి ,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైసిపి ప్రభుత్వానికి కాలం చెల్లింది

## మంత్రి అవినీతిని బయటికి తీస్తాం – కడప టిడిపిలో భారీ చేరికలు

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాధవి..



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి ప్రజల బుద్ధి చెబుతారని మంత్రి అంజద్ భాష అవినీతిని బయటికి తీస్తామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆర్. మాధవి అన్నారు. శనివారం నగరంలోని 25వ డివిజన్లో దాదాపుగా 50 కుటుంబాలు ముస్లిం సోదరులు టిడిపి పార్టీలోకి చేరారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ డంక మోగిస్తుందన్నారు. కడప నగరంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారిపోవడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయంగా కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధి కుంటుపడిందని కొద్దిపాటి వర్షనికి ప్రజలు బెంబేలెత్తిపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు డిప్యూటీ సీఎం అంజాద్ భాష నగరంలో ఎక్కడ చూసినా భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారని ఆరోపించారు అవినీతిని వెలికి తీసి జైలుకు పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు అభివృద్ధి పేరుతో వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టి వారిని సర్వనాశనం చేస్తున్నారన్నారు ఇప్పుడున్న పరిస్థితులను బట్టి టిడిపి పార్టీకి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు..

